ఉపాధ్యాయులకు పరీక్ష

- వాట్సప్ ప్రశ్నాపత్రంతో ఇబ్బందులు
- చుక్కలు చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

విద్యార్థులకు పరీక్ష పెట్టేందుకు ఉపాధ్యాయులకూ పరీక్ష తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వాట్సప్ ద్వారా ప్రశ్నాపత్రం పంపడంతో వాటిని బోర్డు మీద రాసి విద్యార్థులకు పరీక్ష నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు చుక్కలు కనిపిస్తున్నాయి...

గతంలో ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షలు నిర్వహించేవారు. ప్రశ్నపత్రాలను రాష్ట్ర విద్యా పరిశోధనా సంస్థ విడుదల చేసేది. వాటికి సంబంధించిన సమాధానాలు తెల్ల పేపరు లేదా ప్రత్యేక నోటు పుస్తకంలో రాయించేవారు. సమ్మేటివ్ పరీక్షకు మాత్రమే ఏకరూప ప్రశ్న పత్రం విధానం ఉండేది. ప్రశ్నపత్రాలను విద్యా శాఖనే పంపిణీ చేసేది. ప్రస్తుతం ఫార్మేటివ్ పరీక్షలకూ ఒకే ప్రశ్న పత్రం ఉండాలని విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. పరీక్ష ముందు రోజు అర్ధరాత్రి 1 గంటకు ప్రధానోపాధ్యాయుడి వాట్సాప్‌నకు ప్రశ్నపత్రం వస్తోంది. ఉదయాన్నే ఆయా ఉపాధ్యాయులకు వాట్సాప్ ద్వారా పంపితే వారు తరగతి గదుల్లోని బ్లాకు బోర్డుపై చూసుకుంటూ ప్రశ్నలు రాసుకుని పరీక్ష రాయాల్సి వస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 4,46,876 మంది, ప్రైవేటు పాఠశాలల్లో 1,92,312 మంది ఫార్మేటివ్-2 పరీక్షలకు హాజరవుతున్నారు. రోజుకు రెండు పరీక్షల చొప్పున 1 నుంచి 5 తరగ తుల విద్యార్థులకు ఉదయం, మధ్నాహ్నం రెండు పరీక్షలు శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నారు. 6 నుంచి 8 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నమే రెండు పరీక్షలు పెట్టారు. 9, 10 తరగతులకు ఉదయం, మధ్నాహ్నం పరీక్షలు జరిగాయి. ఒకే ఉపాధ్యాయుడు రెండు, మూడు తరగతులకు సంబంధించి ప్రశ్నపత్రాలు బోర్డుపై రాయడం.. విద్యార్థులు తెల్ల కాగితాలపై సమాధానాలు రాసుకునేలా పర్యవేక్షించడం కష్టంగా మారింది. కనీసం ఒక రోజు చెప్పి పాఠశాల గ్రాంట్ ద్వారా జిరాక్సు చేయించుకునేలా విద్యాశాఖ సూచించి ఉంటే బాగుండదనే పలువురు అభిప్రాయపడుతున్నారు. సిబిఎ పరీక్షలకు ఓఎంఆర్ జవాబు పత్రాల విధానం తీసుకొచ్చి రూ.లక్షలు ఖర్చు చేశారు. ఫార్మేటివ్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం విమర్శలకు దారి తీసింది. ఒకటి, రెండు తరగతులకు సంబం ధించి శుక్రవారం ఇచ్చిన ప్రశ్నపత్రంలో బొమ్మలు ఉన్నాయి. వాటిని బోర్డు పైన ఉపాధ్యాయులు గీయడం, విద్యార్థులు సమాధానం రాయడం ఇబ్బందులు తెచ్చి పెట్టింది. తెలుగులో పేరాగ్రాఫ్ తరహా ప్రశ్నలు ఉండటంతో బోర్డు మీద రాయడానికే ఉపాధ్యాయులకు సమయం పట్టింది. విద్యార్థులు సమాధానాలు రాయడానికి సమయం తీసుకున్నారు.

సీమగర్జన సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

న్యాయరాజధాని కోసం జెఎసి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న రాయలసీమ గర్జన సభ ఏర్పాట్లు నగరంలోని ఎస్‌టిబిసి డిగ్రీ కళాశాలలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలో ఇక్కడి పనులను ఏర్పాట్లను మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, గుమ్మనూరు జయరాం, వైసిపి రాయలసీమ ఇన్‌ఛార్జీ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, అబ్జర్వర్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి, జెఎసి చైర్మన్ ఐ.విజయ కుమార్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు, మేయర్ బివై.రామయ్య, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపి బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి మోహన్‌రెడ్డి, జెఎసి నాయకులు జి.పుల్లయ్య, శ్రీనివాసులురెడ్డి, వాసుదేవయ్య, సుబ్బయ్య, విద్యార్థి సంఘం నాయకులు శ్రీరాములు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ న్యాయరాజధాని రాయలసీమ ప్రజల ఆత్మగౌరవానికి నిదర్శనమని తెలిపారు. పెద్దమనుషుల ఒప్పందంలో రాజధాని లేదా హైకోర్టు ఏర్పాటు చేయాలన్నది ఒడంబడికగా ఉందన్నారు. దీన్ని సాధించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సీమవాసిదన్నారు. సోమవారం నిర్వహించనున్న రాయలసీమ గర్జన సభ ప్రజల ఆంకాంక్షలను ప్రతిభింబించనుందని చెప్పారు. వందేళ్లుగా సీమ నష్టపోయింది. గతంలో సీమ ప్రజలు ఎన్నో త్యాగాలు చేశారన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో శివరామకృష్ణ కమిటీ, శ్రీకృష్ణ కమిటీ వికేంద్రీకరణ అవసరమని స్పష్టం చేసిందని దాన్ని అమలు చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నడుంబిగించారని చెప్పారు. తెలంగాణ విభజన నేపథ్యంలో సాగిన ప్రాంతీయ అసమానతల సమస్య పునరావృతం కాకూడదన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని చెప్పారు. ప్రాంతీయ వెనుకబాటు తనాన్ని పారద్రోలడానికి కలిసుండాలన్న లక్ష్యంతో ఈ సభను జెఎసి ఆధ్వర్యంలో దీన్ని నిర్వహిస్తున్నారని దీనికి వైసిపి సంపూర్ణ మద్దతునిస్తుందని చెప్పారు. చంద్రబాబునాయుడు సీమ ప్రజలు ఎప్పటికీ వెనుకబడి ఉండాలనే ఆలోచనతో వ్యవహరిస్తున్నారు. దీన్ని ప్రజలు ఏమాత్రం క్షమించరని చెప్పారు. ప్రజలు పెద్దఎత్తున సభకు తరలి రావాలని వారు కోరారు.

గర్జన సభ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

జనవరి నాటికి చెరువులు నింపుతాం

- ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులకు నిధులు
- ప్రజాశక్తితో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

"వచ్చేజనవరి నాటికి హంద్రీనీవా నుంచి నిర్ధేశించుకున్న చెరువులను నింపుతాం. కరోనా సందర్భంగా సాగునీటి ప్రాజెక్టుల పనులకు నిధులు కేటాయించలేకపో యాం. ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి చేస్తున్నాం." అని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. డోన్‌కు వచ్చిన సందర్భంగా ఆయన ప్రజాశక్తితో ముఖాముఖి మాట్లాడారు.

హంద్రీనీవా నుంచి చెరువులు నింపే కార్యక్రమం ఎప్పటికి పూర్తవుతుంది?

మంత్రి : హంద్రీనీవా నుంచి నిర్ధేశించుకున్న చెరువులను నింపేందుకు పనులు కొనసాగుతున్నాయి. రెండు నెలల్లో పూర్తివుతాయి. జనవరి నాటికి అన్ని చెరువులకు నీళ్లు అందిస్తాం. అప్పటి వరకు కాలువలు, ఇతర పెండింగు పనులు పూర్తవుతాయి.

గుండ్రేవుల ప్రాజెక్టుకు గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేశారు. పనులు నిలిచి పోయాయి. ఎప్పుడు ప్రారంభిస్తారు. ?

మంత్రి: గుండ్రేవుల ఒక్కటే కాదు . కరోనా వలన కొన్ని సాగునీటి ప్రాజెక్టుల పనులు నిలిచిపోయాయి. ప్రాధాన్యతా క్రమంలో అన్ని ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులను ప్రారంభిస్తాం.

కర్నూలు ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు.?

మంత్రి: కర్నూలు జిల్లా అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. గాజుల దిన్నె రిజర్వాయర్‌ను విస్తరించి కర్నూలు నగర ప్రజల దాహర్తిని తీర్చేందుకు చర్యలు తీసుకున్నాం. హెచ్‌ఎన్ఎస్ఎస్ ద్వారా చెరువులు నింపే పనులు చేస్తున్నాం. చివరిదశలో ఉన్నాయి. రాయలసీమ విశ్వవిద్యాలయం విస్తరణ,పనులు, క్లస్టర్ యూనివర్సిటీ, ఉర్దూ విశ్వవిద్యాలయం భవననిర్మాణ పనులు ప్రారంభించాం. తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. నంద్యాల జాతీయ రహదారి పనులు పూర్తి చేశాం.

డోన్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేశారు?

మంత్రి: డోన్ పట్టణంలో రోడ్లు నిర్మించాం. రైల్వేస్టేషన్‌రోడ్డు, స్పోర్ట్స్‌క్లబ్, రాయలచెరువు, బేతంచెర్ల తదితర ప్రాంతాలకు రోడ్లు వేయించాం. బిసి బాలికల రెసిడెన్సియల్, ఎస్‌సి బాలుర రెసిడెన్సియల్ పాఠశాలలు, హాస్టళ్లను ప్రారంభించాం. నూతన మున్సిపాలిటీ భవనం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశాం. కూరగాయల మార్కెట్ , హాస్పిటల్ ఆధునీకరణ, మరో 100 పడకల హాస్పి టల్ పనులు చేస్తున్నాం. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి రూ.330 కోట్లతో రక్షిత మంచినీటిని అందించబోతు న్నామన్నాం. త్వరలో మరో జాతీయ రహదారి నిర్మాణ పనులను చేయబోనున్నాం. 29 చెరువులకు నీళ్లు నింపామని, 19 ఊళ్లకు నీళ్లిచ్చామన్నారు. నియోజవర్గంలో జరుగు తున్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో డోన్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రకటించారు.

ఉపాధి మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

మంత్రి: జిల్లా కేంద్రాలలో నైపుణ్యాభివృద్ధి శాఖ ద్వారా విద్యార్హతలు, వారి అభిరుచులు, ప్రయివేటు, ప్రభుత్వ సంస్థల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇస్తున్నాం. డోన్‌లో ప్రత్యేకంగా యువతీ యువకులను రెండు యూనిట్లుగా విభజించి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తున్నాం.ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కియో, సాంసంగ్, ఇతర కంపెనీలకు కావల్సిన యువతను తయారు చేసేందుకు ఆయా కంపెనీల రిసోర్స్ పర్సన్స్‌తో వారికి ఉపయోగపడే శిక్షణ మూడునెలల పాటు ఇస్తున్నాం. డోన్‌లో యువత సంఖ్యకు తగినట్లుగా ఉదయం , సాయంత్రం బ్యాచ్‌లకు శిక్షణ ఇస్తున్నాం. మహిళలకు రూ.లక్ష విలువ జేసే కుట్టుమిషన్లపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. వారందరికీ బళ్లారి, బెంగుళూరు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. ప్రారంభ వేతనం ఒక్కొక్కరికి రూ.18000 దాకా వస్తుంది.

పరిపాలన వికేంద్రీకరణ కోసం రాయలసీమ గర్జన కార్యక్రమం చేస్తున్నారు. గతంలో మూడు రాజధానుల బిల్లును ప్రజామోదయోగ్యంగా మళ్లీ ప్రవేశ పెడుతామన్నారు. ఏమైంది. ?

మంత్రి : అది కొన్ని సాంకేతిక, న్యాయపరమైన విషయాల వలన ఆలస్యమైంది. అందులోని అంశాలు సున్నితమైనవి కావడం వలన అన్నీ చెప్పలేం.

ప్రజాశక్తి-డోన్

కాలుష్య కోరల్లో హంద్రీ

- మురుగు నీటికి, చెత్తాచెదారం స్థావరం
- హంద్రీ మరో మూసి కాకూడదు - నేడు హంద్రీ డే

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

'నన్ను మీ అవసరాలకు ఆక్రమిస్తూ చెత్తాచెదారం వేస్తూ, నగరంలోని మురుగు నీరు కలుపుతూ, బహిర్భూమికి వాడుతూ, జంతు కళేబరాలను వేస్తూ, కలుషితం చేస్తూ పోతే ఆ ప్రభావం మనుషులైన మీ పైనే పడుతుందని విలపిస్తూ హంద్రి నగర ప్రజలను చేతులు చాచి నన్ను రక్షించుకుంటే మిమ్మల్ని నేను రక్షిస్తానంటూ వేడుకుంటుంది.' హంద్రి డే సందర్భంగా ప్రత్యేక కథనం....

హంద్రీనది పూర్తి పేరు 'హైంద్రావతినది' కాలక్రమేనా హంద్రీ నదిగా మారింది. ఈ నది పైనే గాజులదిన్నె గ్రామం వద్ద నాలుగు టిఎంసిలు నిలువజేసే సామర్థ్యంతో గాజులదిన్నే ప్రాజెక్టును నిర్మించారు. ఈ నది పత్తికొండ సమీపంలోని కొండల్లో పుట్టి దాదాపు 130 కిలోమీటర్ల ప్రవహించి కర్నూలు పట్టణంలో ప్రవహించి పాతనగరం వద్ద తుంగభద్ర నదిలో కలుస్తుంది. గతంలో ఈ నదిలో నీరు మంచినీటితో అలరారుతుండేది. నగర పరిసర ప్రాంతాలకు వచ్చేసరికి ఈ నది కాలుష్యానికి గురవుతుంది. మురికి నీరు ప్రవహించే నదిగా మారిపోయింది. నేడు ఈ నది కాలుష్య కోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతుంది.

కాలుష్యానికి కారణాలు: నగరంలోని డ్రెయినేజీ మురుగునీరు అంతా హంద్రీ నదిలోకి వదులుతున్నారు. దీనితో ఈ నది పెద్ద డ్రైనేజీ కాలువగా మారిపోయింది. హంద్రీపరిసర ప్రాంతాలలో నివసించేవారు బహిర్భూమికి వెళ్ళుటకు ఉపయోగిస్తున్నారు. హంద్రీ నది పరిసర ప్రాంతమంతా దుర్గంధ మయంగా మారింది. నగరంలోని ప్రజలు ముఖ్యంగా పరిసర కాలనీల వాసులు చెత్తవేసేందుకు ఉపయోగిస్తున్నారు. అందువలన చెత్తాచెదారంతో కుళ్ళిపోయి దుర్వాసన వస్తుంది. చనిపోయినజంతు కళేబరాలు, వాటి నుంచి వచ్చే వ్యర్థాలు హంద్రీ నదిలో వేయడం వలన హంద్రీ నది భయంకరమైన కాలుష్యకారకంగా మారింది.

హంద్రీ పరిసరాల ఆక్రమణలు: పేదలు స్థలాలుకొని ఇల్లు నిర్మించుకోలేని వారు హంద్రీ ఒడ్డున గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. కొందరు బడాబాబులు కబ్జాకూడా చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకొని నదిలోనికి చొచ్చుకొని పోయి కాలనీలుగా ఏర్పాటు చేస్తున్నారు. అందువల్ల హంద్రీనది విస్తీర్ణం తగ్గి వరదలు వచ్చినప్పుడు వరదనీరు ఇళ్లలోకి చేరుతుంది. మానవ తప్పిదాలకు గురై హంద్రీనది కూడా హైదరాబాదులోని మూసి నదిలాగా తీవ్రమైన కాలుష్యకారకంగా మారనుంది.

కాలుష్య రహితంగా మార్చేందుకు కొన్ని సూచనలు

హంద్రీ నదిలోకి కాలువల ద్వారా వచ్చి చేరే మురుగు నీటిని శుద్ధి చేసి నదిలోకి వదిలిన ఆ నీటిని తిరిగి మొక్కలు పెంచుటకు ఉపయోగించాలి. హంద్రీలోని పరిసరాలు శుభ్రంగా మారుతుంది. హంద్రీలో మురుగునీరు కలిసి ప్రాంతాల్లోనే ఎక్కడికక్కడ నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. హంద్రీ నదికి ఇరువైపులా వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేసి ఇరువైపులా రంగురంగుల పూల, పండ్ల మొక్కలు పెంచి సంరక్షించడం వలన ఆహ్లాదం, ఆనందం ఆరోగ్యం లభిస్తాయి.

చెక్‌డ్యామ్‌ల నిర్మాణం : పరిసర గ్రామాల్లో నీటి నిల్వలు పెంపొందించేందుకు కిలోమీటర్‌కు ఒకటి లాగా హంద్రీనదిలో చెక్ డ్యాంలను నిర్మిస్తే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. చెక్ డ్యామ్‌లను నిర్మించిన ప్రదేశాలలో నదికి ఇరువైపులా వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయటం వలన ప్రజలు కూడా ఆ ప్రాంతాల్లో వాకింగ్‌కు అవకాశం ఉంది. దీంతో మంచి ఆక్సిజన్ పీలుస్తూ నడక సాగించడం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. చెక్ డ్యామ్‌లో దగ్గర వాకింగ్ ట్రాక్ల వెంబడి అక్కడక్కడ వాటర్ ఫౌంటేన్‌లు ఏర్పాటు చేస్తే చూపర్లకు కనువిందు చేస్తూ అవిప్రజలను ఆహ్లాదాన్ని పంచుతాయి.

హంద్రీ నదికి రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ : హంద్రీ నదికి ఫెన్సింగ్ (రక్షణ గోడ) ఏర్పాటు చేయడం వల్ల నదిలోకి జంతువులు (గేదెలు, గాడిదలు ,పందులు) తదితర జంతువులు నదిలోకి రాకుండా నివారించవచ్చు. సమీపంలోని ఇండ్లలోని ప్రజలు చెత్తాచెదారం లేకుండా రక్షణగా ఉంటుంది. నదిలో నిర్మించిన చెక్ డామ్‌ల వద్ద వాకింగ్ ట్రాక్ల దగ్గర వివిధ మతాలకు చెందిన ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేసి మతసామరస్యం కోసం పాటుపడడమే కాకుండా దేశభక్తి పెంపొందించేందుకు దేశ నాయకుల విగ్రహాలను కూడా ఏర్పాటు చేయవచ్చు.

మొక్కలు నాటి సంరక్షిస్తా

హంద్రీనది అభివృద్ధి మండలి, పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ కె. తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ హంద్రీ నది పరిరక్షణ ధ్యేయంగా హంద్రీ నది ఒడ్డున 13 వందల మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకున్నానని తెలిపారు. హంద్రీనదిలో చెత్తవేయొద్దని, నదినిమరో మూసిగా మార్చవద్దంటున్నారు. ఎలాంటి వ్యర్థాలు నదిలో కలప వద్దు అనే నినాదంతో కర్నూలులోని హంద్రీ అభివృద్ధి మండలి స్వచ్ఛందంగా మొక్కలు నాటి సంరక్షిస్తుందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే నినాదంతో ప్రకృతి ప్రేమికులు దాతలు నాతో కలిసి వచ్చి హంద్రీ వెంట మొక్కలు నాటే బాధ్యతను తీసుకోవాలన్నారు. కర్నూలు కలెక్టర్, కమిషనర్, మేయర్‌లు సమావేశం ఏర్పాటు చేసి మేధావులు, డాక్టర్లు, ప్రకృతి ప్రేమికులను ఆహ్వానించి ఈ విషయాలను వారికి తెలియజేసి ఈ బృహత్తర కార్యక్రమంలో పాలు పంచుకునే విధంగా కృషి చేయాలన్నారు.

చెత్తాచెదారంతో హంద్రీ

జాతీయస్థాయిలో రాణించాలి : బుట్టా రేణుక

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జాతీయస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో క్రీడాకారులు రాణించాలని కర్నూలు మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. ఆదివారం ఓర్వకల్లు మండలం నన్నూరులోని బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల ముగింపు కార్యక్రమంలో బుట్టా రేణుక విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. క్రీడలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వీటివల్ల ఒత్తిడి తగ్గి నూతన ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. సాఫ్ట్ టెన్నిస్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చే గుర్తించిని ఆంధ్రప్రదేశ్‌లో సాఫ్ట్ టెన్నిస్ క్రీడను విస్తృతపరిచేందుకు ప్రణాళికలు చేసుకోవాలని కార్యదర్శి నవీన్ కుమార్‌కు చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవి.సుబ్బారెడ్డి , సంధ్య విక్రమ్ కుమార్ , పాఠశాల ప్రిన్సిపల్ నమ్రత సింగ్ , పాఠశాల డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున ప్రసాద్ , జిల్లా కార్యదర్శి శావాల నవీన్ కుమార్, కోశాధికారి అబ్దుల్ కరీం. వైస్ ప్రెసిడెంట్ రేవంత్ పాల్గొన్నారు.

విజేతల వివరాలు: బాలుర విభాగంలో అనంతపూర్ జట్టు ప్రథమ స్థానం సాధించగా గుంటూరు ద్వితీయ స్థానంలో , కృష్ణా జిల్లా జట్టు తృతీయ స్థానంతో నిలిచింది. బాలికలు కృష్ణా జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించింది. కడప ద్వితీయ స్థానం, గుంటూరు తతీయ స్థానంలో నిలిచాయి.


ప్రజల సమస్యలు తెలుకుంటున్న టిడిపి కోడుమూరు ఇన్‌ఛార్జ్ ప్రభాకర్ , తదితరులు

కొత్తకోటలో టిడిపి 'ఇదేం కర్మ'

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోనీ కొత్తకోటలో టిడిపి కోడుమూరు ఇన్‌ఛార్జి ప్రభాకర్, మండల కన్వీనర్ గోవింద్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం ఇదేం కర్మ కార్యక్రమం చేపట్టారు. వైసిపి అధికారంలోకి వచ్చి ముడున్నారేళ్ల అయినా రాష్ట్రానికి ఒరిగిందేమి లేదని అందులో ప్రజా సంక్షేమం ఆచరణీయంగా లేదని అన్నారు. అనుభవం లేని నాయకులు రాష్ట్రాన్ని ఏలితే ఇలాగే ఉంటుందని, రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగించాలి : సిఐటియు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు కొనసాగించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షుడు కె.సుధాకరప్ప ఉపాధ్యక్షుడు జి. ఏసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కల్లూరు మట్టి పని అడ్డాలో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వాన్ని సుధాకరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఉన్న హక్కులను రాష్ట్ర ప్రభుత్వం హరించి వేస్తుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇస్తున్నామనే పేరుతో కార్మికులకు హక్కుగా వున్న పథకాలను గత రెండు సంవత్సరాలుగా నిలుపుదల చేసి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని తెలిపారు. సంక్షేమ బోర్డులో నిధులు ఉన్నా ఆ నిధులను కార్మికుల కోసం ఉపయోగించకుండా రాష్ట్ర ప్రభుత్వం తమ సంక్షేమ పథకాల కోసం చీకటి జీవోలు తీసుకుని వచ్చి నిధులు వాడుకుంటూ కార్మికులకు తీరని ద్రోహం చేస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలను అమలు చేయాలని సంక్షేమ బోర్డులో నిధులు తిరిగి జమ చేయాలని సంక్షేమ పథకాల క్లెయిములు పరిష్కారమైన వాటికి నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ భీ, కె.లక్ష్మీదేవి, కె.సుజాత, ఎం.రత్నం పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్యకర్తల సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న సుదాకరప్ప, ఏసు

అర్చకులతో రాయలసీమ గర్జన పోస్టర్ విడుదల చేస్తున్న హఫీజ్‌ఖాన్

అర్చకులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి- కర్నూలు క్రైం : రాయలసీమ న్యాయ రాజధాని సాధన జేఏసీ ఆధ్వర్యంలో పూజారులు హిందూ మత పెద్దలతో కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ఆత్మీయ సమావేశాన్ని ఆయన తన నివాసంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వికేంద్రీకరణకు మద్దతుగా నాయ్య రాజధాని కోసం కర్నూలు ఎస్‌టిబిసి మైదానంలో ఈనెల 5న రాయలసీమ గర్జన కార్యక్రమానికి మద్దతిస్తామని పురోహితులు, హిందూ మత పెద్దలు తెలిపారన్నారు. పురోహితులకు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.పవన్ కుమార్ శర్మ, ఎ. సతీష్ కుమార్, విజయ్ సారధి, కృష్ణ కాంత్ శర్మ పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

ఎలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి
నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు : ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్

ప్రజాశక్తి కర్నూలు క్రైం : న్యాయ రాజధాని కోసం కర్నూలు ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో రాయలసీమ గర్జన కార్యక్రమం సంధర్భంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని కర్నూలు ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ బందోబస్తులో ఉండే పోలీసులకు సూచించారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయ పెరేడ్ మైదానంలో బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. బందోబస్తు పోలీసులతో మాట్లాడుతూ బహిరంగ సభ వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పూర్తి సామర్థ్యంతో పోలీసులు పని చేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. గర్జన కార్యక్రమం జరిగినప్పుడు వైజాగ్‌లో గందరగోళం జరిగిందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం 3 గంటలపాటు ఉంటుందన్నారు. ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో బహిరంగ సభ దగ్గర మహిళలు, అడ్వకేట్లు, విద్యార్థులు ఉంటారన్నారు. ఎక్కడా కూడా చిన్న పాటి సంఘటన చోటు చేసుకోకూడదన్నారు. ఎస్‌టిబిసి కళాశాల మైదానం జన సమీకరణతో నిండిపోయిన తర్వాత బయటి నుండి ఎక్కువ మంది రాకుండా చూసుకోవాలన్నారు. అత్యవసర సమయాలలో పోలీసులు వాహనాల సైరన్ మోగిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమం పూర్తిగా ముగిసే వరకు కేటాయించిన స్థానాల్లోనే ఉండాలన్నారు. హోంగార్డు స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు బాగా పనిచేయాలన్నారు. ఏమైనా సమస్యలుంటే సత్వరమే స్పందించాలన్నారు. ఎప్పటికప్పుడు పోలీసు సిబ్బంది పై అధికారులకు సమాచారం తెలియజేయాలన్నారు. సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, అడిషనల్ ఎస్‌పిలు ప్రసాద్, నాగబాబు, డిఎస్‌పిలు ఇతర జిల్లాల పోలీసు అధికారులు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు , సివిల్, ఎఆర్, ఎపిఎస్‌పి స్పెషల్ పార్టీ , హోంగార్డ్సు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి

వైసిపి గర్జన ఎవరిపైన

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

వైసిపి నేతలారా ఎవరి మీద ఈగర్జన, ఎందు కోసమీగర్జన అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న ప్రశ్నించారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్డిపోగు బజారన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు హైకోర్టును పెట్టాల్సింది మీరే, అమరావతి నుంచి తరిలించాల్సింది మీరే కాదంటారా? ఎందుకు ఈ గర్జన ప్రజలను మభ్య పెట్టేందుకేనని అన్నారు. సీమలో పెండిగ్ ప్రాజెక్టుల కోసం, సిద్దేశ్వరం గుండ్రేవుల పెట్నికోట రిజర్వాయర్ కోసం సీమ గర్జన ఉండదు? సీమలో వలసలు, కరువుల నివారణకు సీమ గర్జన ఉండదు? సీమలో రైతుల నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆపటానికి సీమ గర్జన ఉండదా? అని ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాలు రాయలసీమ నుండి తరిలిపోతున్నాయని, విభజన చట్టంలో ఉన్న రైల్వేజోన్ గుంతకల్లుకు, కడపకు ఉక్కు పరిశ్రమ కోసం ప్రయత్నం లేదని, అన్నమయ్య ప్రాజెక్టు తెగి 79 మంది చనిపోతే పట్టించుకోలేదన్నారు. సీమలో పరిశ్రమలు పెట్టాలని, ఉద్యోగాలు కల్పించాలని , తదితర సమస్యలపై ఎందుకు గర్జన ఉండదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బొగ్గుల ప్రవీణ్, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మల్లపు శాంతరాజు, కర్నూలు పార్లమెంట్ అధికార ప్రతినిధి రామ్ ప్రకాష్ పాల్గొన్నారు.

రాఘవేంద్ర స్వామి గుడి నిర్మాణానికి భూమీపూజ

ప్రజాశక్తి- సి బెళగల్ : మండలంలోనీ కొత్తకోటలో రాఘవేంద్ర స్వామి గుడి నిర్మాణానికి పూజారులు లక్ష్మణ దాసు, రంగారావులు మంత్రాలయం పిఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల చేతుల మీదుగా ఆదివారం భూమి పూజ ఘనంగా చేపట్టారు. ఇందులోనే గ్రామ పెద్దలు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ గ్రామంలో ఆలయ నిర్మాణ పునరుద్ధరణకు అందురు ఐక్యకార్యాచరణతో ముందుకెళ్లాలని పిఠాధిపతి సూచించారు. మఠం నుండి సహాయ సహకారం అందిస్తామని, దాతల సహకారం ఎంతో అవసరమని సూచించారు. సర్పంచి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూత్ క్రిస్టమస్ వేడుకలు

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్ : కర్నూలు క్రైస్ట్ ఎస్‌పిజి చర్చిలో ఆదివారం సండే స్కూల్ , యూత్ క్రిస్టమస్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డయాసిస్ వైస్ ప్రెసిడెంట్ పి.ఎ.వరప్రసాద్ , పాస్టర్లు పెద్దింటి ఇమ్మానుయేల్, కరుణాకర్ ,టీచర్ల పద్మ , కమల, సుచిత్ర , రజినిలు పాల్గొన్నారు. రేవ వరప్రసాద్ మాట్లాడుతూ యేసు క్రీస్తు లోకానికి వెలుగుగా వొచ్చాడన్నారు. ప్రపంచం శాంతి కొరకు మనమంతా ఐక్యతతో జీవంచాలన్నారు. కార్యక్రమంలో చిన్నారులు యువత క్రీస్తు పుట్టుకను స్మరిస్తూ గానం చేశారు. సండే స్కూలు పిల్లలు క్రీస్తు పుట్టుక నాటికలు, పాటలు, నృత్య రూపకాలు, పాటలు చూపరులను కనువిందు చేశాయి. కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్లు వసంత , లూనా, శారదా , యూత్ సభ్యులు రవితేజ, సందీప్ , రాజారావు,ఆశిష్ లు పాల్గొన్నారు. అంతకుముందు పాస్టర్స్ , చర్చి గురువులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు

ఆదోని అన్ని రంగాల అభివృద్ధి చెందాలి

- మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆకాంక్షించారు. ఆదివారం పట్టణంలోని కాలేజీ రోడ్డులో బాలాజీ హెూటల్స్ యజమానులు ప్రకాష్ బాబు, శ్రీనివాసులు, సిద్ధార్థాలు కొత్తగా ప్రారంభించిన అన్నపూర్ణ ఫుడ్ ప్లాజా హోటల్ పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత 40 సంవత్సరాలుగా ఆదోని పట్టణంలో హెూటల్ రంగంలో ఉన్న అన్నపూర్ణ బాలాజీ హోటల్స్ యజమానులు మరో హోటల్‌ను ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పట్టణ ప్రజలు అన్ని వ్యాపార రంగాల్లో రాణించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి జయ మనోజ్ రెడ్డి, రణ మండల ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ పాండు రంగయ్య శెట్టి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్లప్ప, హోటల్స్ అసోసియేషన్ ఆదోని అధ్యక్షులు, సిపిఐ జిల్లా నాయకులు వీరేష్, జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు ముజీబ్ అహ్మద్, శ్రీనివాసులు,సిన తదితరులు పాల్గొన్నారు.

వ్యకాసం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : బాలక్రిష్ణ

ప్రజాశక్తి - ఆస్పరి

వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ఈ నెల 8,9, 10న జంగారెడ్డిగూడెంలో నిర్వహించే ఏపీ వ్యవసాయం కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దామని ఉపాధి కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.బాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసా కార్మిక సంఘం మండల నాయకులు నరసింహులు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు లేక చాలా గ్రామాలలో కూలీలు తెలంగాణ,గుంటూరు ప్రాంతాలకు వలసలు వెళ్లారని,వలసలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని,రోజుకు 600 రూపాయలు కూలి,సమ్మర్ అలావెన్స్ ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం గోడ పత్రికలను విడుదల చేశారు. సమావేశంలో మండల నాయకులు హనుమంతు,మానంది,ఆటో యూనియన్ నాయకులు రామక్రిష్ణ, మహానంది తదితరులు పాల్గొన్నారు.

సీమ గర్జనను జయప్రదం చేద్దాం

- మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

మాట్లాడుతున్న
వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

కర్నూలు పట్టణంలో సోమవారం జరుగు సీమ గర్జనకు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లి జయప్రదం చేద్దామని వైసీపీ మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ ప్రజలకు వైసిపి శ్రేణులకు సూచించారు. ఆదివారం సమావేశంలో వారు మాట్లాడుతూ న్యాయ రాజధాని రాయలసీమ వాసులు హక్కు అని మనమందరం ముక్తకంఠంతో మద్దతు పలికి ప్రతిపక్ష పార్టీలకు కనువిప్పు కలిగేలా చేద్దామన్నారు. న్యాయ రాజధాని వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి అన్నారు. చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు, వైసిపి నాయకులు షేకన్నా, రాజన్న, శ్రీధర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

వెంకన్న శెట్టి మరణం బాధాకరం : గుమ్మనూరు

ప్రజాశక్తి - హోలహార్వి

మండల కేంద్రమైన హాలహర్విలో వెంకన్న శెట్టి మరణం బాధాకరం అని గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. ఆదివారం గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ వెంకన్న శెట్టి కుమారుడు గోపి శెట్టి పార్టీ కి ఎంతో సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మెన్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బీమప్ప చౌదరి, రాజశేఖర్, చింతకుంట వెంకటేష్, మేదేహాల్ సురేంద్ర, సొసైటీ చైర్మన్ సినప్ప పాల్గొన్నారు.

హంద్రీనీవా నీరు..

రబీ పంటలకు అందేనా...!

- మంత్రి గుమ్మనూరు హామీ నెరవేరేనా..?

- మార్చి దాకా నీటిని ఇవ్వాలని రైతుల ఆందోళన

ప్రజాశక్తి - దేవనకొండ

కాలువలో
ప్రవహిస్తున్న హంద్రీ నీరు

సాగుచేసిన వేరుశనగ పంట

హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా మండలంలో వేల ఎకరాల్లో వేరుశనగ, పొద్దుతిరుగుడు, ఆముదము, మిరపకాయ, చోలకాయ పంటలను రైతులు రబీ సీజన్లో సాగు చేశారు. రైతులు వివిధ పంటలు సాగు చేసే సమయంలోనైనా హంద్రీనీవా జిల్లా అధికారులు శ్రీశైలం డ్యాంలో నీటి నిలువలు తక్కువ ఉన్నాయని రబీ పంటలను హంద్రీనీవా కాలువ కింద సాగు చేయవద్దని చెప్పిన దాఖలాలు లేవు. అయితే రైతులు నవంబర్ నెల మొదట్లోనే సాగుకు సిద్ధమయ్యారు. వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేసిన అనంతరం హంద్రీనీవా జిల్లా అధికారులు డిసెంబర్ చివరి నాటికి మాత్రమే సాగునీరు ప్రధాన కాలువలకు సరఫరా చేస్తామని జీవోల ద్వారా పత్రికలలో ప్రకటనలు ఇవ్వడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. గత నెలలో కరివేములలో గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వము కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మార్చి చివరివరకు హంద్రీనీవా సాగునీరు అందిస్తామని రైతులు ఆందోళన చెందే అవసరం లేదని ప్రకటన చేశారు. ఈ క్రమంలో ఆందోళనలో ఉన్న రైతులు కొంత మేరకు ఊరట లభించింది. అయితే హంద్రీనీవా అధికారులు మాత్రం డిసెంబర్ చివరినాటికే నీటిని అందిస్తామని చెప్పడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం ఇచ్చిన హామీ నెరవేరే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి జిల్లా ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతుల కోరుతున్నారు. హంద్రీనీవా సాగు నీటి విడుదలపై ముందుగా వామపక్ష పార్టీలు రైతులకు అండగా నిలిచి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మండల టిడిపి పార్టీ శ్రేణులు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల అఖిలపక్ష పార్టీలు రైతులతో కలిసి దేవనకొండ క్రాస్ రోడ్డు వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం చేశారు. రబీ సీజన్లో పంటలు సాగు చేసుకున్న రైతులకు ఎకరాకు రూ 20,000 దాకా పెట్టుబడి వచ్చింది. సాగునీరు అందకపోతే లక్షల్లో పంట నష్టం జరిగి రైతులు మరింత అప్పుల్లో కూరుకుపోతారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాలకులు, అధికారులు మార్చి చివరి వరకు నీటిని అందించాలని లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని అఖిలపక్ష పార్టీల నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేవనకొండ మండలంలో హంద్రీనీవా ద్వారా 46వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని రైతులు వాపోతున్నారు. గత అనేక ఏళ్లుగా హంద్రీనీవా కుడి, ఎడమ ప్రధాన కాలువలకు, పిల్ల కాలువలకు నిధులు కేటాయించకపోవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతులను దృష్టిలో ఉంచుకొని మార్చి చివరి వరకు హంద్రీనీవా నీటిని విడుదల చేయాలని, పెండింగ్ కాలువ నిర్మాణాలు పూర్తిచేయాలని మండల రైతులు కోరుతున్నారు.

నీరు ఇవ్వకపోతే ఆత్మహత్యలు

- విజయ భాస్కర్ గౌడ్,టిడిపి కన్వీనర్

రబీ సీజన్లో రైతులు సాగుచేసిన వివిధ పంటలకు సాగునీరు మార్చి చివరి వరకు అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయి రైతు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంటాదన్నారు. అధికారులు, పాలకులు స్పందించి నీటి విడుదలపై ప్రకటన చేయాలన్నారు.

ఉద్యమాలు తీవ్రతరం చేస్తాం

- వీర శేఖర్, సిపిఎం జిల్లా నాయకులు

ముందస్తు ప్రకటనలు ఇవ్వకుండా డిసెంబర్ చివరి నాటికే హంద్రీనీవా నీటిని నిలుపుదల చేస్తామని అధికారులు చేసిన ప్రకటనలు వెనక్కి తీసుకోవాలన్నారు. మార్చి చివరిదాకా నీటిని విడుదల చేయకపోతే రైతులు, అఖిలపక్ష పార్టీ శ్రేణులతో కలిసి ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండల కేంద్రమైన చిప్పగిరిలో మహిళా సంఘం సభ్యురాలు హేమలత ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను జడ్పిటిసి విరుపాక్షి చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరి మీద ఆధారపడకుండా స్వయంగా ఓ కుటుంబం ను పోషించుకోవడానికి మహిళలకు కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

దేవరగట్టులో పూజలు

ప్రజాశక్తి - హోళగుంద

మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

మండల పరిధిలోని నేరణికి నేరణికి తాండ కొత్తపేట, దేవరగట్టు కొండ గుహలో వెలసిన శ్రీ మాల మల్లేశ్వరలకు ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు బారలు తీరి విరివిగా మొక్కలు తీర్చుకున్నారు. అర్చకులు పంపా స్వామి, మహేష్ స్వామి వారికి అభిషేకం చేసి, బండార అర్చన చేసి అమ్మవారికి కుంకుమార్చన చేశారు. వచ్చిన భక్తులకు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై హబ్బుల్ జహీర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కిట్టు అందజేసి సన్మానిస్తున్న జనసేన నాయకులు

స్నేక్ క్యాచర్ అజీజ్‌కు సన్మానం

- రక్షణ కిట్టు పంపిణీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్ పి అజీజ్‌కు జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి రేఖా గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి రక్షణ కిట్టును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి పాము ఉందని సమాచారం వచ్చిన వెంటనే గోనెగండ్లలోని మొట్టిగేరి కి చెందిన అజీజ్ అక్కడికి వెళ్లి పామును పట్టి దూరంగా వదిలివేస్తాడని తన ప్రాణాలకు ప్రమాదం ఉన్నప్పటికీ ఇతరులకు మంచి చేయాలని ఉద్దేశంతో తనకున్న అనుభవము నైపుణ్యంతో పాములను పడుతున్న అజీజ్ కు రక్షణ పరికరాలు అవసరమని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు రక్షణ కిట్టును అందజేయడంతో పాటు ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి వారిని గుర్తించి పూర్తిస్థాయి రక్షణ పరికరాలను అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గానిగ బాష మాలిక్ మల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి

- పలు ప్రాంతాల్లో ఇదేం కర్మ కార్యక్రమం

ప్రజాశక్తి - మంత్రాలయం

మాట్లాడుతున్న పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి

వైసిపి పాలనలో అక్రమ ఇసుక, మద్యం అమ్మకాలు తప్ప అభివృద్ధి శూన్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని మాల్లపల్లి, చౌటపల్లి, సుకేశ్వరి, లక్ష్మారి గ్రామాల్లో ఇదేంకర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వైయస్సార్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను మోసము చేసిందని అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తూ, అక్రమ కర్నాటక మద్యం అమ్మకాలు జరిపుతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొలాలలో పని చేసే రైతులు సమస్యలు, కూలీ పనికి పోయే కూలీల తో సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు అండగా ఉండే పార్టీ తెలుగు దేశం పార్టీ అని రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలకు మంచి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శలు సత్యనారాయణ రెడ్డి, చావిడి వెంకటేష్, గోపాల్ రెడ్డి, యువ నాయకులు మాధవరం అమర్నత్ రెడ్డి, క్రిష్ణ మోహన్ రెడ్డి, మాలపల్లి భీమన్న ఆచారి, నర్సన్న ఆచారి, విరేష్, లక్ష్మన్న, సుకేశ్వరి రోగప్ప, చలపతి, దేవదాస్, లక్ష్మారి నాయకులు నరసింహులు, విరేష్, వీరన్న గౌడ్, వెంకట్రముడు, ఉసేని, చిదానంద, బోజ్జప్ప, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు. **ఆదోని :** సంక్షేమం పేరుతో రాష్ట్ర ఖజానాను దివాలా తీసి, అభివృద్ధిని గాలికొదిలేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు ప్రజలను కోరారు. ఆదివారం ఆదోని పట్టణంలోని ఆదోని పట్టణంలో 20 వార్డులో మండగిరి లో సుంకులమ్మ గుడి ఏరియాలో ఇదేం కర్మ - రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలలో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ ఆచారి, చాంద్, రవి, ఈరన్న, సదుల్లా, జాఫర్, చాంద్ బాషా, రియాజ్, బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, సుబ్బు ఉన్నారు. **ఒకటో వార్డులో..** ఆదోని పట్టణంలోని ఒకటో వార్డులో కౌన్సిలర్ పార్వతి అధ్యక్షతన ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. అర కొరగా సంక్షేమ పథకాలు ఇచ్చారే తప్ప శాశ్వత పథకాలు ఇవ్వలేదని పార్వతి విమర్శించారు. కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ అంజి, జయరామ్, రాజు,చంద్ర, కృష్ణ, ఈరన్న,నరసన్న,విరేష్ ఉన్నారు. రాయలసీమ అభివృద్ధి కోసం పాటుపడాల్సిన సీఎం పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని నాయకులు మండిపడ్డారు.దేశ అభివీద్ధికి వెన్నెముక లాంటి గ్రామాలను సీఎం జగన్మోహన్ రెడ్డి విస్మరించారని టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, కృష్ణమ్మ విమర్శించారు. శ్రీరామ దేవాలయంలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులను సన్మానించారు. శ్రీరామాదేవాలయం నుండి కంబాయ కట్ట దగ్గరకు ఊరేగింపుగా వెళ్లి కంబయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ హారతులిచ్చి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కురువ దేవేంద్రప్ప, ఎల్ఎల్సీ రాష్ట్ర మాజీ ఛైర్మన్ బసాపురం రామస్వామి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్, మాజీ ఎంపీపీ మురళీ, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు వడ్డెమాన్ గోపాల్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, టీడీపీ సీనియర్ నాయకుడు బిటి శ్రీనివాస్, సోమశేఖర్ రెడ్డి, మలేష్ పాల్గొన్నారు.

ఆదోని: ఇదేం కర్మ - రాష్టానికి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మూడు రాజధానుల పేరుతో వైసిపి మోసం : టిడిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు కె.సతీష్ కుమార్

రాయాలసీమ ప్రజలు గొర్రెలు కాదు.. చైతన్యవంతులని వైసిపి మాటలకు మోసపోరు అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల పేరటి ప్రాంతీయ విద్వేసాలను రేపుతోందన్నారు. రాయలసీమకు కేటాయించే నిధులు, పూర్తి చేసిన ప్రాజెక్టులు, పరిశ్రమలు పై శ్వేత పత్రం విడుదల చేసి గర్జన చేసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు సుందర్ రాజు కొండయ్య చౌదరి, రంగస్వామి గౌడ్, కలీముల్లా దయాసాగర్, రాందాస్ గౌడ్, బడే సాబ్, తదితరులు పాల్గొన్నారు. **ఆస్పరి :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నాడని టిడిపి యువ నాయకులు కె.సతీష్ కుమార్ విమర్శించారు. ఆదివారం స్థానిక గాంధీ పార్కులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడు పర్యటనలను చూసి ఓర్వలేక టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసి అన్యాయంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. నేడు కర్నూలులో బీసీలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవలనే ఉదేశంతో రాయలసీమ గర్జన పేరుతో కర్నూలుకు సీఎం వస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బాలు,తెలుగు యువత మండల కార్యదర్శి, ఉపాధ్యక్షు లు మహేష్,మారేష్, టీడీపీ యూత్ నాయకులు నరసప్ప,జూనియర్ ఎన్టీఆర్ సేవ సమితి అధ్యక్షుడు వీరేష్, షారుక్,లోకేష్ పాల్గొన్నారు. **నందవరం :** రాయలసీమ ప్రజలను న్యాయ రాజధాని పేరుతో మోసం చేసేందుకు సీమ గర్జన కార్యక్రమాన్ని పెట్టారని టిఎన్ఎస్ఎఫ్ నందవరం మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ సమస్యలైన తాగు, సాగు నీటి ప్రాజెక్టులు, కరువును పక్కన పెట్టేసి వైసీపీ ప్రభుత్వాన్ని కాపాడేందుకు రాయలసీమ జీవసి విద్యార్థి సంఘం సీమ గర్జన పేరుతో మోసం చేస్తున్నారన్నారు. శ్రీబాగ్ ఒప్పందంలో మూడు రాజధానులు లేవన్న విషయం తెలియకుండానే సీమ ప్రజలను మోసం చేస్తూ డ్రామాలు ఆడుతున్నారని, గర్జన కోసం విద్యార్థులను తరలించి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. హైకోర్టు పేరుతో రాయలసీమకు రావాల్సిన హక్కులను తాకట్టు పెట్టిన విద్యార్థి నాయకులు మరోసారి ఆలోచించుకోవాలని, ఎవరి మీద సీమ గర్జన చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **ఆలూరు :** రాయలసీమకు సాగు, తాగు నీరు అందించలేని ప్రభుత్వ పాలకులు రాయలసీమ గర్జన అంటు రాజకీయ లబ్ది కోసమే అని ఆలూరు జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయ రాజధాని వల్ల కర్నూలుకి, రాయలసీమకు ఒరిగేదేమి లేదన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు ఐన సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల,వేదవతి,నగరడోనలను నిర్మించాలన్నారు.

జాతీయస్థాయి పోటీలకు పెద్దహోతూరు విద్యార్థిని

ప్రజాశక్తి - ఆలూరు

జాతీయస్థాయి సేపక్ తక్ర క్రీడా పోటీలకు కెవెల్.అపర్ణ ఎంపికైయింది. ఆదివారం నాడు పెద్ద హోతురు గ్రామ సర్పంచ్ లక్ష్మణ, ఎంపిటిసి చిన్న, వ్యాయమ ఉపాధ్యాయుడు చినబాబు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాలలో రాణించి పాఠశాల,గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ నెల 5 నుండి 9 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నలో జరిగే జాతీయస్థాయి సేపక్ తక్ర క్రీడాలో ఆంధ్రరాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా కేవెల్. అపర్ణను నియమించారన్నారు. గ్రామ పెద్దలు లక్ష్మన్న,కర్రన్న, రాముడు పాల్గొన్నారు.

శ్రీమఠంలో నిజ బృందావన దర్శనం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని నిజ బృందావన దర్శనం భాగ్యం భక్తులకు కల్పించారు. ఆదివారం ఏకాదశిని పురస్కరించుకుని పూజారులు రాఘవేంద్రుని మూల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చనతో కాషాయ వస్త్రాలతో తులసి మాలతో అలంకారించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు విశిష్ట పూజలు నిర్వహించిన అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకున్నారు.

ఎట్టకేలకు గోనెగండ్ల పిఎస్‌కు

నూతన ఎస్ఐ నియామకం

ప్రజాశక్తి - గోనెగండ్ల

బాధ్యతలు చేపట్టిన
ఎం తిమ్మారెడ్డి

గోనెగండ్ల పోలీస్ స్టేషన్‌కు ఎట్టకేలకు పోలీసు ఉన్నతాధికారులు నూతన ఎస్సైని నియమించారు. అక్టోబర్ నెలలో మండల పరిధిలోని కున్నూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు కురువ సిద్దన్న హత్య నేపథ్యంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మోహన్ కిషోర్ రెడ్డిని ఉన్నతాధికారులు బదిలీ చేశారు. అప్పటినుంచి పోలీస్ స్టేషన్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు ఒకటిన్నర నెలల పాటు ఎస్ఐ లేకుండా ఇన్చార్జి ఎస్ఐతోనే పోలీస్ స్టేషన్ నిర్వహించారు. చివరికి పోలీసు ఉన్నతాధికారులు గోనెగండ్ల ఎస్సైగా 2012 బ్యాచ్‌కు చెందిన ఎం తిమ్మారెడ్డిని నియమించా రు. సంజామల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఆయన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం గోనెగండ్ల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.

సామాన్యులకు అందుబాటులో చట్ట సేవలు : ఎస్ఐ

మండల పరిధిలోని గ్రామాల్లో సామాన్య ప్రజ లకు అందుబాటులో ఉండి చట్టపరంగా న్యాయం అందిస్తామని నూతన ఎస్సై తిమ్మారెడ్డి అన్నారు. మహిళలు పిల్లలు వికలాంగులను ఇబ్బంది పెట్టే వారిపై,అక్రమ మద్యం, మట్కా, గుట్కా, ఇసుక, అక్రమ రవాణా లాంటి కార్యక్రమాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా గోనెగండ్ల పోలీస్ స్టేషన్కు వచ్చి నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చని లేదా తన సెల్‌ఫోన్ 9121101074కు తెలియజేయాలని అన్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆదోని

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదోని రైల్వే స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ ఎం రామ స్వామి తెలిపిన వివరాలు మేరకు... ఆదోని రైల్వే స్టేషన్ కెఎం494/5-3 వద్ద పట్టణంలోని క్రాంతినగర్ ఎక్స్టెన్షన్ రాజా సాహెబ్ నగర్‌కు చెందిన రాజశేఖర్ (38) రైలు పట్టాలు దాటుతూ ప్రమాదానికి గురై మృతి చెందాడు. మృతుడు రాజశ్రీ హెూటల్ వద్ద పాన్ షాప్‌లో పని చేస్తుండేవాడని తెలిపారు. కర్నూల్‌కి పని మీద వెళ్లి తిరిగి ఇంటికీ పోతూ రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని గాయాలతో చనిపోయాడన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట : సర్పంచి

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామంలో మౌలిక సదుపాయాలకు పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని సర్పంచ్ ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బాలన్న తెలిపారు. ఆదివారం నేమకల్లు గ్రామం నుంచి మజార గ్రామమైన సంగాలకు పోవు రహదారిలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ ఉన్న ముళ్లపొదలను జెసిబి ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టమన్నారు. గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్మికుల చేత స్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

రైల్వే స్టేషన్‌లో విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - ఆదోని

వేలిముద్రలు
సేకరిస్తున్న రైల్వే పోలీసులు

పాత నేరస్తులు అనుమానాస్పద వ్యక్తుల ను క్షుణ్ణంగా తనిఖీ, సోదాలు నిర్వహించి వారి వేలి ముద్రలు సేకరిస్తున్నామని రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామస్వామి తెలి పారు. ఆదివారం రైల్వేస్టేషన్లో ప్లాట్‌ఫామ్‌పై ఉన్న కొందరి వ్యక్తుల వేలిముద్రలు సేకరించారు. రైల్లో దొంగతనాలు అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. రైలు బోగీల్లో ఆర్పిఎఫ్‌తో పాటు పోలీసులు కూడా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. రైల్వే ప్లాట్ ఫామ్‌పై అనుమానాస్పదమైన వ్యక్తుల వేలిముద్రలు ట్యాబ్లో సేకరిస్తున్నామన్నారు. పాత నేరస్తులు దొంగతనాలు నేరాలు-ఘోరాలకు పాల్పడ్డ వారి వేలిముద్రలు అందులో ఉంటాయన్నారు. సేకరించే సమయంలో వేలిముద్ర మ్యాచ్ అయితే ఆ వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకొని పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తామన్నారు. రైల్వే ప్లాట్ఫారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని మరకట్టు గ్రామంలో ఉల్లిగమ్మ దేవాలయ నిర్మాణానికి జడ్పిటిసి విరుపాక్షి రూ.20,000 విరాళం అందజేశారు. ఆదివారం మరకట్టు గ్రామ పెద్దలు జడ్పిటిసిని కలిసి సహాయం చేయాలని కోరగా విరాళం అందజేసి, భవిష్యత్తులో తన సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్పిటిసి విరుపాక్షికి మరకట్టు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ సాధనే లక్ష్యం

నలంద విద్యాసంస్థల అధినేత మహానందయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న నలంద విద్యాసంస్థల అధినేత మహానందయ్య

పోలీస్ ఉద్యోగం కోసం సాధనే లక్ష్యంగా యువత పోటీ తత్వాన్ని పెంచుకోవాలని నిరుద్యోగు లకు సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్, నలంద విద్యాసంస్థల అధినేత మహానందయ్య సూచించారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని గీతా మందిరం వద్ద గల ఆర్.ఎం.కె కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఆశాలుక్మాన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ఏర్పాటు చేసిన ఉచిత అవగాహనా సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహానందయ్య మాట్లాడు తూ కష్టపడే తత్వం, పట్టుదల, నిరంతరం లక్ష్యం కోసం శ్రమించడం వంటి లక్షణాలు అలవరచుకొంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. 60 రోజులు కష్టపడి చదివితే మిగతా 60 ఏళ్ళు సంతోషంగా ఉంటామన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథి వచ్చిన మహానందయ్యను శాలువా కప్పి పూలమాలాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆశాలుక్మాన్, జిల్లా లైబ్రేరియన్ ఉద్యోగ సంఘం నాయకులు రుక్మాన్, ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు వహాబ్, కాకినాడ శ్యామ్ ఫ్యాకల్టీ నాగార్జున, బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నరసన్న, రంజాన్, తదితరులు పాల్గొన్నారు.

KANAKADURGA
FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : - యు కాన్ షాపింగ్ కాంప్లెక్స్, షాప్ నెం. 2,3,4, న్యూ ఆర్టీసీ బస్టాండ్ స్టాప్ ఎదురుగా, బళ్లారి రోడ్, కర్నూలు.
- ఫస్ట్‌ఫ్లోర్, కొత్తపేట, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురు, డోన్.
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 27.12.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 474.53 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

ఉపాధ్యాయులకు పరీక్ష

- వాట్సప్ ప్రశ్నాపత్రంతో ఇబ్బందులు
- చుక్కలు చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

విద్యార్థులకు పరీక్ష పెట్టేందుకు ఉపాధ్యాయులకూ పరీక్ష తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వాట్సప్ ద్వారా ప్రశ్నాపత్రం పంపడంతో వాటిని బోర్డు మీద రాసి విద్యార్థులకు పరీక్ష నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు చుక్కలు కనిపిస్తున్నాయి...

గతంలో ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షలు నిర్వహించేవారు. ప్రశ్నపత్రాలను రాష్ట్ర విద్యా పరి శోధనా సంస్థ విడుదల చేసేది. వాటికి సంబంధిం చిన సమాధానాలు తెల్ల పేపరు లేదా ప్రత్యేక నోటు పుస్తకంలో రాయించేవారు. సమ్మేటివ్ పరీక్షకు మాత్రమే ఏకరూప ప్రశ్న పత్రం విధానం ఉండేది. ప్రశ్నపత్రాలను విద్యా శాఖనే పంపిణీ చేసేది. ప్రస్తుతం ఫార్మేటివ్ పరీక్షలకూ ఒకే ప్రశ్న పత్రం ఉండాలని విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. పరీక్ష ముందు రోజు అర్ధరాత్రి 1 గంటకు ప్రధానోపాధ్యాయుడి వాట్సాప్‌నకు ప్రశ్నపత్రం వస్తోంది. ఉదయాన్నే ఆయా ఉపాధ్యాయులకు వాట్సాప్ ద్వారా పంపితే వారు తరగతి గదుల్లోని బ్లాకు బోర్డుపై చూసుకుంటూ ప్రశ్నలు రాసుకుని పరీక్ష రాయాల్సి వస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 4,46,876 మంది, ప్రైవేటు పాఠశాలల్లో 1,92,312 మంది ఫార్మేటివ్-2 పరీక్షలకు హాజరవుతున్నారు. రోజుకు రెండు పరీక్షల చొప్పున 1 నుంచి 5 తరగ తుల విద్యార్థులకు ఉదయం, మధ్యాహ్నం రెండు పరీక్షలు శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నారు. 6 నుంచి 8 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నమే రెండు పరీక్షలు పెట్టారు. 9, 10 తరగతులకు ఉదయం, మధ్యాహ్నం పరీక్షలు జరిగాయి. ఒకే ఉపాధ్యాయుడు రెండు, మూడు తరగతులకు సంబంధించి ప్రశ్నపత్రాలు బోర్డుపై రాయడం.. విద్యార్థులు తెల్ల కాగితాలపై సమాధానాలు రాసుకునేలా పర్యవేక్షించడం కష్టంగా మారింది. కనీసం ఒక రోజు చెప్పి పాఠశాల గ్రాంట్ ద్వారా జిరాక్సు చేయించుకునేలా విద్యాశాఖ సూచించి ఉంటే బాగుండదనే పలువురు అభిప్రాయపడుతున్నారు. సిబిఎ పరీక్షలకు ఓఎంఆర్ జవాబు పత్రాల విధానం తీసుకొచ్చి రూ.లక్షలు ఖర్చు చేశారు. ఫార్మేటివ్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం విమర్శలకు దారి తీసింది. ఒకటి, రెండు తరగతులకు సంబం ధించి శుక్రవారం ఇచ్చిన ప్రశ్నపత్రంలో బొమ్మలు ఉన్నాయి. వాటిని బోర్డు పైన ఉపాధ్యాయులు గీయడం, విద్యార్థులు సమాధానం రాయడం ఇబ్బందులు తెచ్చి పెట్టింది. తెలుగులో పేరాగ్రాఫ్ తరహా ప్రశ్నలు ఉండటంతో బోర్డు మీద రాయడానికే ఉపాధ్యాయులకు సమయం పట్టింది. విద్యార్థులు సమాధానాలు రాయడానికి సమయం తీసుకున్నారు.

అఖిల భారత కిసాన్ మహాసభను జయప్రదం చేయండి

- ఆత్మకూరులో ఆటో ప్రచార జాతా ప్రారంభం
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్

ప్రజాశక్తి - ఆత్మకూర్

కేరళ రాష్ట్రంలోని తిరుచూరులో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు జరిగే అఖిల భారత కిసాన్ సభ అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శిగా రాజశేఖర్ కోరారు. మహాసభ జయప్రదం కోరుతూ ఆదివారం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఆటో ప్రచార జాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు దేశ నలుమూలల నుంచి 2 వేల మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన రైతాంగ పోరాటాలు, ప్రభుత్వ విధానాలపై చర్చించి రానున్న కాలంలో రైతుల సమస్యలపై కర్తవ్యాలను రూపొందించనున్నట్లు చెప్పారు. మహాసభ సందర్భంగా దేశంలో నలుమూలల నుంచి అమరవీరుల జ్యోతిని వెలిగించి ప్రచార జాతా నిర్వహిస్తున్న సందర్భంగా తెలంగాణ రైతాంగ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య జ్యోతితో నలగొండలో బయలుదేరి ఈనెల 6న ఆత్మకూర్ చేరుకుంటుందని తెలిపారు. ఈ జాతాలో అఖిలభారత కిసాన్ సభ రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆత్మకూరు-నంద్యాల టర్నింగ్ సెంటర్లో ఈ నెల 6న మంగళవారం సాయంత్రం మూడు గంటలకు సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూరులో జరిగే సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలో ఉన్న మెట్ట భూములన్నిటికీ సాగునీరందివ్వాలని, చాలా కాలంగా ప్రజలు కోరుకుంటున్న పాములపాడు, కొత్తపల్లి, ఆత్మకూరు సిద్దాపురం చెరువులకు, ఎస్ఆర్ఎంసి, వెలుగోడు రిజర్వాయర్, శ్రీశైలం రిజర్వాయర్‌లపై లిఫ్ట్ ఇరిగేషన్లను ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు. వీటి ద్వారా శ్రీపతిరావుపేట, ఇందిరేశ్వరం, వడ్ల రామాపురం, కురుకుంద చెరువులకు, వెలుగోడు వన్ ఆర్, వన్ ఎల్ తూములకు నీళు ఇవ్వాలని, సిద్దాపురం చెరువు కింద పంట కాలువలను నిర్మించి ఆయకట్టు భూములకు నీళ్ల ఇవ్వాలి, కల్వకుర్తి 167 హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 చట్టప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, ఇప్పుడున్న లిఫ్టులను రైతులు, ప్రభుత్వ భాగస్వామ్యతో నడపాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ ఆత్మకూరు మండలంలోని ప్రజలలో ప్రచారం చేయాలని ఆటో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మా బాషా, జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న, నాయకులు అంబయ్య, ఈరన్న, యాదాటి నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాన్ని ప్రారంభిస్తున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్

గడపగడపలో ప్రతిపాదించిన పనులకు ప్రాధాన్యత

- ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షలు మంజూరు
- కొనసాగుతున్న ప్రాధాన్యత బిల్డింగ్‌ల నిర్మాణం, నాడు-నేడు పనులు
- పంచాయతీ రాజ్ ఇఇ రామ్మోహన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'జిల్లాలో ప్రజా ప్రతినిధులు చేపట్టిన గడప గడప కార్యక్రమంలో ప్రతిపాదించిన పనులకు ప్రాధాన్యతనిస్తూ సిసి రోడ్లు, ఇతర పనులు గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్నాం. ఇటీవల కాలంలోనే ప్రభుత్వం సచివాలయాల పరిధిలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షలు మంజూరు చేసింది. ఆ నిధులతో ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పనులను చేపడుతున్నాం. ముఖ్యంగా ప్రియార్టీ బిల్డింగులు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, గ్రంధాలయాల పనులకు శ్రీకారం చుట్టాం' అని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్మోహన్ వెల్లడించారు. ఆదివారం ఆయన ప్రజాశక్తితో ముఖాముఖి మాట్లాడారు. ఆయన మాటల్లోనే మరిన్ని విషయాలు..

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న పనులు వివరించగలరు..?

పిఆర్ ఇఇ : జిల్లాలో పంచాయతీరాజ్ పరిధిలో సచివాలయాలు, ప్రియార్టీ బిల్డింగులు, నాడు-నేడు పనులు, కనెక్టివిటీ రోడ్లు, సిసి రోడ్లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీలు, బల్క్‌మిల్క్ వేయింగ్ యూనిట్స్ వంటి పనులు జరుగుతున్నాయి.

గడప గడప కార్యక్రమం కింద ఎలాంటి పనులు జరుగుతున్నాయి..?

పిఆర్ ఇఇ : గడపగడపలో ప్రజా ప్రతినిధులు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యేలు చేసిన సిఫారసుల మేరకు ప్రయార్టీ ప్రకారం పనులు చేస్తున్నాం. ముఖ్యంగా సిసి రోడ్లకు ఎమ్మెల్యేల నుండి ప్రతిపాదనలు వస్తున్నాయి. వాటికి ప్రాధాన్యత ఇస్తున్నాం..

గడప గడపలో ఎన్ని పనులకు ప్రతిపాదనలు వచ్చాయి..?

పిఆర్ ఇఇ : గడపగడపకు సంబంధించి గ్రామాల్లో 270 పనులకు ప్రతిపాదనలు వచ్చాయి. ఐదు వర్కులు పూర్తి చేశాం. మిగిలినవి గ్రౌండింగ్ చేయాలి.

జిల్లాలో ఎన్ని సచివాలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి..? ఏ దశలో ఉన్నాయి..?

పిఆర్ ఇఇ : జిల్లాలోని 29 మండలాల్లో 414 సచివాలయాలకు గాను 108 సచివాలయాలు పూర్తి చేశాం. మిగిలినవి వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయి.

రైతు భరోసా కేంద్రాలు ఎన్ని ఉన్నాయి..? ఎన్ని నిర్మాణాలు పూర్తి చేశారు..?

పిఆర్ ఇఇ : జిల్లాలో రైతు భరోసా కేంద్రాలు 393 ఉన్నాయి. అందులో 90 ఆర్‌బికె బిల్డింగ్‌ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. మిగిలినవి వివిధ దశలో ఉన్నాయి.

వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు ఎన్ని ఉన్నాయి..?

పిఆర్ ఇఇ : జిల్లాలో 272 హెల్త్ క్లినిక్‌లకు గాను 30 హెల్త్ క్లినిక్‌లకు పక్క భవనాలు నిర్మించాం. మిగిలినవి వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్ఆర్ఇజిఎస్ నిధులను 50 శాతం, వైద్య ఆరోగ్య శాఖ నుండి 50 శాతం నిధులు ఖర్చు చేయడం జరుగుతుంది.

నాడు-నేడు కింద చేపడుతున్న పనుల పరిస్థితి ఏమిటి..?

పిఆర్ ఇఇ : నాడు-నేడు కింద 9 మండలాల్లో పనులు జరుగుతున్నాయి. స్కూళ్లకు సంబంధించిన కాంపౌండ్ వాల్స్, అదనపు తరగతి గదులు వంటి నిర్మాణ పనులు చేపడుతున్నాం.

రాష్ట్రంలో మోడల్ నియోజకర్గం డోన్

- ఆర్థిక మంత్రి సమక్షంలో వైసిపిలో చేరిన అర్జున్‌రెడ్డి - భారీ బహిరంగ సభ - ఊరేగింపు

ప్రజాశక్తి-డోన్

అభివృద్ధిలో రాష్ట్రంలో డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రకటించారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం డోన్ మండలం కమలాపురం సర్పంచి రేగటి అర్జున్‌రెడ్డి టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరిన సందర్భంగా పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ప్రయివేటు లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కొనసాగింది. అనంతరం కృష్ణానగర్ అర్జున్‌రెడ్డి ఇంటి ముందు ఏర్పాటు చేసిన బహిరంగసభ వరకు ఊరేగింపు నిర్వహించారు. బాణసంచా, మేళతాళాలతో పూలు చల్లుతూ మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి అర్జున్‌రెడ్డికి, ఆయన అనుచరులకు వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, చేయబోతున్నామని తెలిపారు. పట్టణంలో రోడ్లు నిర్మించామని, రైల్వేస్టేషన్‌రోడ్డు, స్పోర్ట్స్‌క్లబ్, రాయలచెరువు, బేతంచెర్ల తదితర రోడ్లు వేయించామన్నారు. బిసి బాలికల రెసిడెన్సియల్, ఎస్‌సి బాలుర రెసిడెన్సియల్ పాఠశాలలు, హాస్టళ్లను ప్రారంభించామన్నారు. కూరగాయల మార్కెట్ , హాస్పిటల్ ఆధునీకరణ, మరో 100 పడకల హాస్పిటల్ పనులు చేస్తున్నామన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి రూ.330 కోట్లతో రక్షిత మంచినీటిని అందించబోతున్నామన్నారు. త్వరలో మరో జాతీయ రహదారి నిర్మాణ పనులను చేయబోనున్నామన్నారు. 29 చెరువులకు నీళ్ల నింపామని, 19 ఊళ్లకు నీళ్లిచ్చామన్నారు. వ్యవస్థలో మనుషులు మూడు రకాల మనుషులుంటారని ఎన్నిలప్పుడు ఓటరుగా, ఓటు వేయించి క్రియాశీల నాయకులుగా ఉంటారని, క్రియాశీలకంగా ఉంటూ ఓటు వేయించుకుని నాయకునిగా గెలిచి గర్వంగా ఉంటారని చెప్పారు. అందులో అర్జున్‌రెడ్డి ప్రతిఒక్కరికి అండగా ఉంటూ స్వశక్తితో వ్యాపారపరంగా ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి తన సొంతకాళ్లపై నిలబడిన మంచి వ్యక్తిత్వం గల నాయకుడన్నారు. చిన్నతనంలోనే అంచెలంచెలుగా ఎదిగి అందరి మన్నన పొందారన్నారు. 2014 ఎన్నికల్లో నాగెలుపునకు కృషి చేశారని చెప్పారు. అర్జున్‌రెడ్డిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. కృష్ణానగర్, కమలాపురంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని హామీఇచ్చారు. టిడిపి వాళ్లు మమ్మల్ని చూసి పాదయాత్ర చేస్తున్నారన్నారు. వాళ్లెందుకు చేస్తున్నారో ఎవరికీ అర్థం కాదన్నారు. తాము అభివృద్ధి పనులు చేసి పాదయాత్ర చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి తన పాతజ్ఞాపకాలను గుర్తు చేస్తూ మా తాత రాజాబహదూర్‌రెడ్డి బుగ్గనశేషారెడ్డి వందేళ్ల క్రితం డోన్ ఎమ్మెల్యేగా పని చేశారన్నారు. ఇప్పుడెందుకు చెబుతున్నానంటే వేదికపై ఉన్న డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి పూర్వీకులతో అంటే నాలుగు తరాలనుంచి సంబంధాలున్నాయని చెప్పారు. అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి రాజన్న గెలుపునకు 2014 ఎన్నికల్లో కృషి చేశామని చెప్పారు. 2024 ఎన్నికల్లో కూడా ఆయనను గెలిపిస్తామన్నారు. తనను ఈ స్థాయికి తెచ్చిన కమలాపురం ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.శ్రీరాములు, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ టిఇ.చిన్నకేశవయ్య గౌడ్, ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ, ప్రముఖవైద్యులు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, స్టేట్ లీగల్ సెల్ కోర్ కమిటీ సభ్యులు ఎన్.నరసింహుడు, న్యాయవాదులు నాగభూషణం రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మధుసూధన్ రెడ్డి, శుభం హోమ్ మేనేజింగ్ పార్ట్‌నర్ కె.ప్రశాంత్, కమలాపురం సూర్యప్రకాశ్‌రెడ్డి, సురేష్, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

అర్జున్ రెడ్డికి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజల కష్టాలు తొలగాలంటే చంద్రబాబు సిఎం కావాలి

- టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రజల కష్టాలు తీరాలంటే చంద్రన్న ముఖ్యమంత్రి కావాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్ బాషా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మెయిన్ బజార్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో 'ఇదేంఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మండలంలోని వివిధ గ్రామాల్లో, పట్టణంలోని పలు కాలనీల్లోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైసిపి ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుంటామన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేసి పూర్తి చేస్తే ఏదో ఒకటి అర మిగిలిన రోడ్లు కూడా వేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. ఇక ఈ అసమర్థ అధికార పార్టీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, ఆలంసా గారి హనీఫ్, గుత్తి నరసింహులు, జెట్టి నాగరాజు, మద్దూర్ మబూలాల్, ముళ్ళ గఫార్, బషీర్ జహీర్, జిగ్గి గారి షరీఫ్, కింగ్ హుస్సేన్, ఓబులేష్, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని అహోబిలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నాటి ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, భాషా , సాయినాథ్, మాబు, కృష్ణుడు, కృష్ణమోహన్, రఫీ, సుదర్శన్, శ్రీను హాజరు అయ్యారు. వీరిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని నాటి విద్యార్థులు లింగారెడ్డి, బాబు, రవి, హేమ్లు నాయక్, శివలింగమయ్య, శేఖర్ ముందుండి దిగ్విజయంగా నడిపించారు. పూర్వ విద్యార్థులు స్కూలుకి కానుకగా 20 వేల రూపాయల విలువగల వస్తువులు బీరువా, 16 కుర్చీలు బహుకరించారు.

నాటి గురువులతో ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

మిడుతూరు, చాబోలు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యేకు సిపిఎం వినతి

ప్రజాశక్తి - నందికొట్కూరు

మిడుతూరు, జూపాడుబంగ్లా మండలం చాబోలు గ్రామాల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ మిడుతూరు మండల కేంద్రంలో 46 దళిత, బిసి కుటుంబాలకు 1996లో అలుగునూరు పొలిమేరలో పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని, వాటి మీద బ్యాంకులో క్రాప్‌లోన్, విత్తనాలు, ఎరువులు తెచ్చుకున్నారని, కానీ దళితులకు ఇంతవరకు భూములు చూపలేదని తెలిపారు. జూపాడుబంగ్లా చాబోలు గ్రామంలో 97 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, మెజార్టీగా గ్రామంలో దళితులు, బిసిలు ఉన్నారని, ఈ గ్రామానికి చెందిన భూములన్నీ శ్రీశైలం ప్రాజెక్టులో కోల్పోయారని, అరకొర నష్టపరిహారం ఇచ్చి, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఇవ్వకుండా గత ప్రభుత్వ మోసం చేసిందన్నారు. నేడు మునక భూములను సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదల భూములను మళ్లీ పోతిరెడ్డిపాడు విస్తరణ పేరుతో లాక్కుంటున్నారని చెప్పారు. గ్రామంలో ఎలాంటి జీవనోపాధి లేదని, కావున చాబోలు గ్రామస్తులను ఆదుకునేందుకు బంగ్లా మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని, వారి జీవనోపాధి కోసం తంగడంచ ఫారం భూములు కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మిడుతూరు తహశీల్దారుని పిలిపించి మాట్లాడతానని, దళితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. చాబోలు గ్రామస్తులకు బంగ్లా మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్ రెడ్డి, ఫకీర్ సాహెబ్, వెంకటేశ్వర్లు, టి.ఒబులేసు, వి.శ్రీనివాసులు, నాయకులు ఆంజనేయులు, సోడా బీబీ, గోపాలకృష్ణ, వేణుగోపాల్, మిడుతూరు, చాబోలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న

వృద్ధులకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు తిరుపతయ్య తనయుడు శివరాం సహకారంతో కరివేన గ్రామ సమీపంలోని మానవతా నిలయంలో ఉన్న వృద్ధులకు ఆదివారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేశారు. అలాగే ఆశ్రమానికి రెండు బస్తాల బియ్యాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ సానుకూలంగా స్పందించి, తమకు తోచిన సహాయాన్ని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, ఆత్మకూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాజగోపాల్, పువ్వాడి భాస్కర్, ఎన్ఎస్ సయ్యద్మీర్, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - నంద్యాల

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నంద్యాల వారి ఆధ్వర్యంలో పరివర్తన వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎన్‌జిఓ.స్ కాలనీలో ఉన్న శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ ఛైర్మెన్ దస్తగిరి రెడ్డి, డైరెక్టర్ మౌలాలి రెడ్డి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారుగా 100 మంది యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సర్కిల్ హెడ్ ఉమేష్ కృష్ణ మాట్లాడుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 2007లో బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌ను ప్రారంభించిందని, ఆపరేషన్స్ హెడ్ మిస్టర్ భావేష్ జావేరి మార్గదర్శకత్వంలో తాము 4 వేల పైచిలుకు యూనిట్స్‌ను సేకరించామని, అప్పటి నుండి 2019 వరకు కళాశాలలు, కార్పొరేట్, వివిధ సంస్థల భాగస్వామ్యంతో భారతదేశమంతటా సుమారుగా 4 లక్షల యూనిట్స్‌ని సేకరించామన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్స్ మేనేజర్స్ రామకృష్ణ రెడ్డి, కృష్ణ బండ, జ్ఞాన ప్రసన్న, భాగ్యవేణి, అసిస్టెంట్ మ్యానేజర్ హుస్సేన్, టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలను అభినందిస్తున్న దృశ్యం

ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించే ఆదేశాలు వెనక్కి తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల

ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను తొలగించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రహస్యంగా ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలలోపు సర్వీస్ ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో రాష్ట్రవ్యాప్తంగా 2.40 లక్షలు మంది ఉద్యోగస్తులు రోడ్డున పడతారని అన్నారు. కావున ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు తీరుస్తామని, సమాన పనికి సమాన వేతనం ప్రతిపాదికన న్యాయం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో సిఎం పేర్కొన్నారన్నారు. ఇటీవల కాలంలో ఒడిశా ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను అందర్నీ రెగ్యులర్ చేసిందని, ఇక్కడ కూడా రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేస్తాదేమో అనే ఆశతో ఉన్నారని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం నాలుగు రకాల ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై వేటు పడనున్నదని తెలిపారు.

తక్షణమే ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను తొలగించే ప్రక్రియ ఆపి వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలవుతుందని తెలిపారు.

లలితాంబికా దుకాణాల సముదాయం ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం దేవస్థానంలో లలితాంబికా దుకాణాల సముదాయంను దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణి రెడ్డి, కార్య నిర్వహణ అధికారి లవన్న ఆదివారం ప్రారంభించారు. గత కొన్ని దశాబ్దాలుగా వివాదాస్పదంలో ఉన్న దుకాణాల కేటాయింపులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న చొరవతో తెరపడింది. కోర్టు సూచనల మేరకు లలితాంబికా దుకాణాలను లాటరీ పద్ధతిలో 140 దుకాణాలకు 101 మంది పాల్గొనగా వారికి దుకాణాలు కేటాయించారు. ఎట్టకేలకు ప్రధాన ఆలయానికి ఎదురుగా ఉన్న దుకాణాలు తొలగించేందుకు దారి ఏర్పడింది. దుకాణాలు కేటాయించిన వారికి తాళపు చెవులు అందజేశారు.

భూమి పూజ చేస్తున్న దృశ్యం

వే బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ : క్షేత్ర పరిధిలో వలయ రహదారికి సమీపంలో ఉన్న బిపిసిఎల్ పెట్రోల్ బంక్ వద్ద వే బ్రిడ్జి నిర్మాణానికి వారు భూమి పూజ నిర్వహించారు. సుమారు 60 టన్నుల సామర్థ్యం గల ఈ వే బ్రిడ్జి నిర్మాణానికి 18 లక్షలు ఖర్చు అవుతుందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి లవన్న తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ చక్రపాణి రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ నీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ: పాతాళగంగ మార్గంలోని నందికేశ డార్మెంటరీ ప్రాంగణంలో సదనం వద్ద ఓవర్ హెడ్ నీటి ట్యాంక్ నిర్మాణానికి వారు భూమి పూజ నిర్వహించారు. లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ నీటి ట్యాంకు నిర్మాణానికి సుమారు 16 లక్షలు ఖర్చు అవుతున్నట్లు దేవస్థానం అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

జనవరి నాటికి చెరువులు నింపుతాం

- ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులకు నిధులు
- ప్రజాశక్తితో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

"వచ్చేజనవరి నాటికి హంద్రీనీవానుంచి నిర్దేశించుకున్న చెరువులను నింపుతాం. కరోనా సందర్భంగా సాగునీటి ప్రాజెక్టుల పనులకు నిధులు కేటాయించలేక పోయాం. ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి చేస్తున్నాం." అని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. డోన్‌కు వచ్చిన సందర్భంగా ఆయన ప్రజాశక్తితో ముఖాముఖి మాట్లాడారు.

హంద్రీనీవా నుంచి చెరువులు నింపే కార్యక్రమం ఎప్పటికి పూర్తవుతుంది?

మంత్రి : హంద్రీనీవా నుంచి నిర్దేశించుకున్న చెరువులను నింపేందుకు పనులు కొనసాగుతున్నాయి. రెండు నెలల్లో పూర్తివుతాయి. జనవరి నాటికి అన్ని చెరువులకు నీళ్లు అందిస్తాం. అప్పటి వరకు కాలువలు, ఇతర పెండింగు పనులు పూర్తవుతాయి.

గుండ్రేవుల ప్రాజెక్టుకు గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేశారు. పనులు నిలిచి పోయాయి. ఎప్పుడు ప్రారంభిస్తారు. ?

మంత్రి: గుండ్రేవుల ఒక్కటే కాదు. కరోనా వలన కొన్ని సాగునీటి ప్రాజెక్టుల పనులు నిలిచి పోయాయి. ప్రాధాన్యత క్రమంలో అన్ని ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులను ప్రారంభిస్తాం.

కర్నూలు ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు.?

మంత్రి: కర్నూలు జిల్లా అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. గాజుల దిన్నె రిజర్వాయర్‌ను విస్తరించి కర్నూలు నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకున్నాం. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా చెరువులు నింపే పనులు చేస్తున్నాం. చివరిదశలో ఉన్నాయి. రాయలసీమ విశ్వవిద్యాలయం విస్తరణ పనులు, క్లస్టర్ యూనివర్సిటీ, ఉర్దూ విశ్వవిద్యాలయం భవననిర్మాణ పనులు ప్రారంభించాం. తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. నంద్యాల జాతీయ రహదారి పనులు పూర్తి చేశాం.

డోన్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేశారు..?

మంత్రి: డోన్ పట్టణంలో రోడ్లు నిర్మించాం. రైల్వేస్టేషన్‌రోడ్డు, స్పోర్ట్స్‌కాంప్లెక్స్, రాయలచెరువు, బేతంచెర్ల తదితర ప్రాంతాలకు రోడ్లు వేయించాం. బిసి బాలికల రెసిడెన్షియల్, ఎస్‌సి బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లను ప్రారంభించాం. నూతన మున్సిపాలిటీ భవనం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశాం. కూరగాయల మార్కెట్ , హాస్పిటల్ ఆధునీకరణ, మరో 100 పడకల హాస్పిటల్ పనులు చేస్తున్నాం. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి రూ.330 కోట్లతో రక్షిత మంచినీటిని అందించబోతున్నామన్నాం. త్వరలో మరో జాతీయ రహదారి నిర్మాణ పనులను చేయబోనున్నాం. 29 చెరువులకు నీళ్లు నింపామని, 19 ఊళ్లకు నీళ్లిచ్చామన్నారు. నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో డోన్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రకటించారు.

ఉపాధి మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

మంత్రి: జిల్లా కేంద్రాలలో నైపుణ్యాభివృద్ధి శాఖ ద్వారా విద్యార్థులకు, వారి అభిరుచులు, ప్రయివేటు, ప్రభుత్వ సంస్థల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇస్తున్నాం. డోన్‌లో ప్రత్యేకంగా యువతీ యువకులను రెండు యూనిట్లుగా విభజించి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తున్నాం. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కియో, సాంసంగ్, ఇతర కంపెనీలకు కావల్సిన యువతను తయారు చేసేందుకు ఆ కంపెనీల రిసోర్స్ పర్సన్స్‌తో వారికి ఉపయోగపడే శిక్షణ మూడునెలల పాటు ఇస్తున్నాం. డోన్‌లో యువత సంఖ్యకు తగినట్లుగా ఉదయం , సాయంత్రం బ్యాచ్‌లకు శిక్షణ ఇస్తున్నాం. మహిళలకు రూ.లక్ష విలువ జేసే కుట్టుమిషన్లపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. వారందరికీ బళ్లారి, బెంగుళూరు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. ప్రారంభ వేతనం ఒక్కొక్కరికి రూ.18000 దాకా వస్తుంది.

పరిపాలన వికేంద్రీకరణ కోసం రాయలసీమ గర్జన కార్యక్రమం చేస్తున్నారు. గతంలో మూడు రాజధానుల బిల్లును ప్రజామోద యోగ్యంగా మళ్లీ ప్రవేశ పెడుతామన్నారు. ఏమైంది..?

మంత్రి : అది కొన్ని సాంకేతిక, న్యాయపరమైన విషయాల వలన ఆలస్యమైంది. అందులోని అంశాలు సున్నితమైనవి కావడం వలన అన్నీ చెప్పలేం.

ప్రజాశక్తి-డోన్

శాప్ చెస్ లీగ్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

శాప్ చెస్ లీగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహణలో ఆదివారం స్థానిక పద్మావతి నగర్ శాప్ స్టేడియంలో శాప్ చెస్ లీగ్ పోటీలు ప్రారంభం అయ్యాయి. నంద్యాల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి నరసింహారాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని చెస్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ రాష్ట్ర శాప్ చెస్ లీగ్ పోటీలు 7 ప్రాంతాల్లో ఈ రోజు నిర్వహిస్తున్నారని, ఒక్కొక్క ప్రాంతం నుండి 5 మంది సూపర్ చెస్ లీగ్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించే దానిలో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపి ఆధ్వర్యంలో క్రీడా పోటీల్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుండడం పట్ల క్రీడా సంఘాల తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆంధ్రచెస్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి ఇమామ్, చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కోటయ్య తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో జరిగిన అండర్-14, 17 విభాగపు ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన బాలురు, బాలికలు అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. అండర్-17 బాలుర విభాగంలో మహబూబ్‌భాష, నరసింహ, రషీద్, బాలికల విభాగంలో కీర్తన, ప్రజితలు, అండర్-14 బాలుర విభాగంలో వసంత్, తౌఫీద్, ధనూష్, బాలికల విభాగంలో అక్షిత ఎంపికైనట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ సంచాలకులు దాదాపీర్, పిఈటి భారతిలను హెచ్‌ఎం కోటయ్య, ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, శాస్త్రి, రవీంద్రారెడ్డి, షాకీర్, బురానుద్దీన్ బాబా, భాస్కర్ రెడ్డి, హరిహరనాథ్ రెడ్డి, ప్రసాద్ తదితరులు అభినందించారు.

గిరిజన విద్యార్థులు చదువులో రాణించాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రతి గిరిజన విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నంద్యాల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి హుస్సేనయ్య అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని సమీకృత గిరిజన బాలుర వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బెడ్ షీట్లు, ప్లేట్లు, ట్రంకు పెట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెండు వేల మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, ట్రంక్ పెట్టెలు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డెన్ శ్రీరాములు, ఉపాధ్యాయుడు కాజా తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల మధుర గీతాలు మరువలేనివి

- మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ఘంటసాల మధుర గీతాలు మరువలేనివని పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి కార్యాలయంలో ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 100వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఘంటసాల చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం జిల్లాలో నిరుపేద కుటుంబంలో ఘంటసాల వెంకటేశ్వరరావు జన్మించారని, కటిక పేదరికం అనుభవిస్తూ తన పాటలతో జీవనం గడిపే వారన్నారు. అన్నమయ్య తర్వాత ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఎదుట కూర్చుని పాటలు పాడిన ఘన కీర్తి ఘంటసాలకే దక్కుతుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఘంటసాల 100వ జయంతిని ఏడాది పొడవునా అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నంద్యాల డివిజన్ చైర్మన్ టంగుటూరి శీనయ్య, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ బత్తుల బాలిరెడ్డి, జోలాపురం తలారి తిరుమలయ్య, మీరాపురం చంద్రశేఖర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నియోజవర్గ నాయకుడు రాయలసీమ సలాం, మైనార్టీ నాయకులు టిప్‌టాప్ కలాం, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ పట్టణంలో అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి వేడుకలు లలిత కళా సమితి వ్యవస్థాపకులు బెజ్జం వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మినీహాల్ సమీపంలో ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో లలిత కళా సమితి గౌరవ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ రామమోహన్ మల్లిక్, రిటైర్డ్ టీచర్ బాలరాజు, కండక్టర్ నాగేశ్వరుడు, ఉపాధ్యాయులు సంజీవ నాయుడు, చక్రవర్తి, రామచంద్రుడు, రాముడు, రత్న కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ప్రజలను మోసం చేయడానికే సీమ గర్జన

- టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షులు మధు కృష్ణ

ప్రజాశక్తి - పాములపాడు

రాయలసీమ ప్రజలను మోసం చేసేందుకే అధికార వైసిపి ప్రభుత్వం సీమ గర్జన నిర్వహిస్తుందని టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షులు మధుకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓ వైపు ప్రభుత్వం తరుపు న్యాయవాది వేణుగోపాల్ ఇటీవల సుప్రీం కోర్టులో తాము హైకోర్టును ఎక్కడికి తరలించడం లేదని చెప్పారని, మరోవైపు జగన్ మోహన్ రెడ్డి కర్నూలును న్యాయరాజధాని అని చెప్పి ప్రజలను మోసం చేస్తున్న విషయం రాయలసీమ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. గత నెలలో చంద్రబాబు నాయుడు కర్నూలు పర్యటనకు వచ్చి సందర్భంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజల అభిమానాన్ని చూసి తట్టుకోలేక ప్రభుత్వం నేడు రాయలసీమ గర్జన అని చెప్పి విద్యార్థులను భారీగా తరలించాలని, స్కూల్ బస్సులు పంపాలని ఒత్తిడి తేవడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమను అభివృద్ధి చేసి చూపాలన్నారు. ప్రజలను, విద్యార్థులను రెచ్చగొట్టడం సరైనది కాదని హితవు పలికారు.

మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్‌గా రామచంద్రుడు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్‌గా కొమ్మూరి కొట్టాల రామచంద్రుడు ఎంపికయ్యారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బిసిలకు సముచిత కాలం కల్పిస్తూ ఆలయ చైర్మన్‌గా కొమ్మూరి కొట్టాల రామచంద్రుడిని ఎంపిక చేశారు. ఈ నెల 6న ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ పాండురంగారెడ్డి తెలిపారు.

టిడిపి నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలి

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలకు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషాలు పేర్కొన్నారు. నంద్యాలలోని 3వ వార్డు కౌన్సిలర్ సమ్మద్ ఆధ్వర్యంలో 65వ రోజు నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషాలు పాల్గొన్నారు. వార్డు వైసిపి నాయకులు వారికి గజమాలలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు గడపగడపకు తిరుగుతూ జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, వారికి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు జగనన్న ప్రభుత్వం మంచి చేయడం చూసి టిడిపి నేతలు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు వైఎస్ఆర్ ప్రభుత్వం వెంటే ఉన్నారని,సమయం వచ్చినప్పుడు తెలుగుదేశం నాయకులకు ఓటుతో మరోసారి బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, వార్డు నాయకులు రెహమాన్, ఇంతియాజ్, ముజీబ్, సికిందర్, కుదుష్, అన్వర్, ఇషాక్, అధికారులు, కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు స్వాగతం పలుకుతున్న నాయకులు

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయం : ఎమ్మెల్యే

ఆత్మకూర్ : ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో జగనన్న కాలనీలో ఇండ్లు నిర్మించుకోలేని పేదలకు కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు నిర్మించే ప్రక్రియను చేపట్టామని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆత్మకూర్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా అన్నారు. ఆదివారం పట్టణంలోని చక్రం హెూటల్ వెనుక ఉన్న లేఔట్‌లో ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఒకటిన్నర సెంట్ స్థలాన్ని పేదలకు ఇచ్చామన్నారు. ఇండ్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న పేదలకు నెల్లూరు చెందిన కాంట్రాక్టర్ గంగాధర్ రెడ్డి ద్వారా రూ. 1,60,000లకే పక్కా గృహం నిర్మించి ఇస్తున్నట్లు చెప్పారు. సంబంధిత కాంట్రాక్టర్ సంవత్సరంలోపు దాదాపు 1200 పక్కా గృహాలు నిర్మిస్తారన్నారు. ఇప్పటివరకు ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో 3869 పక్క గృహాలు మంజూరు కాగా ఇందులో బేస్ మట్టం లెవెల్‌కు 86, రూఫ్ లెవెల్‌కు 91, ఆర్‌సి లెవల్‌కు 15 గృహాలు, ఇప్పటికే 246 పూర్తి అయినట్లు తెలిపారు. మొత్తం మీద ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 31 శాతం పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్, వైస్ చైర్మన్ రాజగోపాల్, జెడ్పిటిసి శివశంకర్ రెడ్డి, కౌన్సిలర్లు రంగస్వామి, ప్రకాష్ రావు, సుల్తాన్, బోయ పార్వతి, పాణ్యం పార్వతి, వైసిపి నాయకులు పువ్వాడ భాస్కర్, రాజమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాకిలేరు చెరువు ఆయకట్టును కాపాడాలి

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

మండలంలోని పారుమంచాల గ్రామంలోని కాకిలేరు చెరువు ఆయకట్టును కాపాడాలని సర్పంచి మాధవరం ప్రకాశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఎం. కర్ణ, రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం సర్పంచి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, రైతులు కాకిలేరు చెరువును సందర్శించి నీటి కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పారుమంచాల గ్రామంలో కాకిలేరు చెరువుకు 1800 ఎకరాలు ఆయకట్టు ఉండేదన్నారు. కొంతకాలంగా కాలువలు పూడిక తీయకపోవడంతో నీటిపారుదల తగ్గి కేవలం 500 ఎకరాలకే పరిమితం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాకిలేరు చెరువు సంపూర్ణంగా నిండుతుందని, కొందరు ప్రైవేటు వ్యక్తులు లాకర్లు సృష్టించుకుని నీటిని అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో సాగునీరు వృథా కావడంతో పాటు చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదన్నారు. దీంతో వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టిన పంటలు చేతికందక నష్టపోతున్నారని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు నీటి చౌర్యం, వృథాను అరికట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇంతవరకు లాకర్లు తొలగించకపోవడంతో 2018-2019లో చెరువు పూర్తిగా ఎండిపోయిందని చెప్పారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకొని ఆయకట్టును కాపాడాలని కోరారు. లస్కర్ వద్ద కాకిలేరు చెరువు తూముల లాకర్లు ఉండాలని, ప్రైవేట్ వ్యక్తుల దగ్గర ఉన్న లాకర్లను ప్రభుత్వ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకుని, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మూలింటి చెంచిరెడ్డి కేశవరెడ్డి, వీరారెడ్డి, మూలింటి శ్రీనివాస రెడ్డి, రైతులు పుల్లంరాజు, దుబాయ్ బాబు, రసూల్, పాణ్యం రామచంద్రుడు, ఎం.రాముడు, జాఫర్ మియ్యా, శేషాద్రి, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాకిలేరు చెరువు లాకర్లను పరిశీలిస్తున్న రైతులు,

'రాయలసీమ గర్జన'ను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

వికేంద్రీకరణకు మద్దతుగా, కర్నూలులో హైకోర్ట్ ఏర్పాటు చేయాలని కోరుతూ కర్నూలు ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో నేడు జరిగే రాయలసీమ గర్జన సభను జయప్రదం చేయాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం రాయలసీమ గర్జన పోస్టర్లను విడుదల చేశారు. **నందికొట్కూర్ :** వికేంద్రీకరణకు మద్దతుగా రాయలసీమలో హైకోర్టు కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నేడు కర్నూల్ ఎస్‌టిబిసి కాలేజ్ గ్రౌండ్‌లో జరిగే రాయలసీమ గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆర్థర్ కోరారు. ఎమ్మెల్యే స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, రాయలసీమ గర్జన పోస్టర్ విడుదల చేశారు. చెరుకుచెర్ల రఘురామయ్య, సుకూర్మియా, అయ్యన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** వికేంద్రీకరణకు మద్దతుగా రాయలసీమ గర్జన సభను విజయవంతం చేయాలని ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం కోరారు. శిరివెళ్లలోని వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు వికేంద్రీకరణకు మద్దతుగా, కర్నూలులో హైకోర్ట్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్టీబీసీ గ్రౌండ్‌లో జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాయలసీమ గర్జన సభకు సంఘీభావంగా జగనన్న సైనికులు, గంగుల అభిమానులు, తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

గర్జన పోస్టర్‌లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

మాట్లాడుతున్న ఎంపిపి

హాజరు శాతం తప్పని సరి : ప్రిన్సిపల్

చాగలమర్రి : కళాశాలలో చదివే విద్యార్థులు కనీసం 75 శాతం హాజరు ఉండాలని, లేకపోతే ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అన్నా సత్యనారాయణ తెలిపారు. ఆదివారం చాగలమర్రిలోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ అటెండెన్స్ లేకపోతే ప్రభుత్వ పథకాలైన విద్యాదీవెన, ఉపకార వేతనాలకు అనర్హులు అవుతారని తెలిపారు. కనీస హాజరు శాతం లేకపోతే పరీక్షలు కూడా రాయలేరన్నారు. కనుక విద్యార్థుల హాజరు శాతం ఉండేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో వాసవి విద్యా సమాజం కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మారెమ్మ ఆలయానికి విరాళాలు

కోయిలకుంట్ల : మారెమ్మ ఆలయ పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు అందించినట్లు ఆలయ కమిటీ వారు ఆదివారం తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ వాసగిరి రంగనాయకులు రూ.10 వేలు, రిటైర్డ్ ఆర్మీ గుద్దేటి సహదేవ రెడ్డి రూ.5 వేలు, మూలింటి చాకలి చిన్న సుబ్బరాయుడు రూ.5 వేలు, పొట్టిపాడు గ్రామానికి చెందిన కులశేఖర్ రెడ్డి రూ.5 వేలు, హైకోర్టు లాయర్ అలీ ఉసేన్ రూ.5 వేలు, మీసేవ భాస్కర్ రూ.5 వేలు అందజేశారు. అలాగే శ్రీనివాస ట్రేడర్స్ యజమాని రూ.3 వేలు విలువ చేసే 20 లీటర్ల రంగులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-డోన్

డోన్ మండల పరిధిలోని అభివృద్ధి పనులను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. డోన్‌ఎద్దుపెంట క్రాస్ నుంచి ఎద్దుపెంట వరకు నిర్మించిన బిటిరోడ్డును ప్రారంభించారు. డోన్ పట్టణంలో అద్దెభవనంలో ఏర్పాటు చేసిన బాలుర సాంఘిక సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాలను ప్రారంభించారు. ఈ పాఠశాలలో ఈసంవత్సరం 5,6, 7, 8తరగతులను ప్రారంభిస్తారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్మీయట్ వరకు ఏర్పాటు చేస్తారు. త్వరలో సొంత భవనాన్ని కూడా పూర్తి చేయనున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.శ్రీరాములు, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎద్దుపెంట సర్పంచి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు స్థానాలు కేటాయించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - నంద్యాల

సర్దుబాటు ప్రక్రియ నిలిపివేసి పదోన్నతులకు సమ్మతి తెలిపిన ఉపాధ్యాయులకు స్థానాలు కేటాయించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పివి. ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు జాకీర్ డిమాండ్ చేశారు. ఆదివారం డిఇఒ కార్యాలయంలో అధికారులు, ఉపాధ్యాయులతో జరిగిన సమావేశ సందర్భంగా వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ విద్యా విధానం పేరుతో 3,4,5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలకు తరలించి ఆ మేరకు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామని గత 10 నెలల నుండి ప్రకటనల మీద ప్రకటనలు ఇచ్చి పదోన్నతులకు విల్లింగ్ తీసుకొని వారికి ప్లేస్‌కు కేటాయించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. సర్దుబాటు ప్రక్రియ నిలిపివేయాలని లేని పక్షంలో యుటిఎఫ్ రాష్ట్ర పిలుపు మేరకు సోమవారం డిఇఒ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని తెలియచేశారు. నాయ కులు నాగార్జున, మొహమ్మద్ కాశీం, మస్తాన్ వలి, రామ కృష్ణుడు, రమణ, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఘనంగా గీతా జయంతి గ్రామోత్సవం

బేతంచెర్ల : బేతంచెర్లలోని పూదోట మఠంలో భగవద్గీత పఠనం, విష్ణు సహస్రనామం సామూహిక పారాయణం కార్యక్రమాలను అర్చకులు ప్రభాకర్ రావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూదోట నిర్వాహకులు గుండా గోపాల్ రామకృష్ణ, నరసింహులు, నాగేంద్రమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిని ఆశీర్వదిస్తున్న దృశ్యం

మద్దిలేటి స్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే

బనగానపల్లె : బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మద్దిలేటి స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయన మద్దిలేటి నరసింహ స్వామిని, లక్ష్మీదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు స్పందన కార్యక్రమం

నంద్యాల కలెక్టరేట్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నేడు సోమవారం వైఎస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

7న కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవం

రుద్రవరం : రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన గుట్టకొండ లక్ష్మీ నరసింహ స్వామి, కాశిరెడ్డి నాయన ఆలయంలో ఈ నెల 7న నిర్వహించే ఆరాధన మహోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రుద్రవరం : మండలంలోని ఆర్.నాగులవరం గ్రామ సమీపంలో మలుపు దగ్గర ఆదివారం రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు.. ఆళ్లగడ్డ మండలం బచ్చాపురం గ్రామానికి చెందిన బాలయ్య మోటార్ సైకిల్‌పై నరసాపురం వైపు నుంచి రుద్రవరం వస్తుండగా ఆర్.నాగలవరం గ్రామ సమీపంలో ఉన్న మలుపు దగ్గర గుర్తుతెలియని వ్యక్తి ఎదురుగా వచ్చి మోటార్ సైకిల్‌తో ఢీకొట్టాడు. దీంతో బాలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని రుద్రవరం 108 వాహనం ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

'ఓటర్ నమోదు'కి 148 దరఖాస్తులు

పాములపాడు : ఓటర్ నమోదు కార్యక్రమానికి 148 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ రత్న రాధిక తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ శనివారం, ఆదివారం రెండు రోజులు నిర్వహించిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమానికి ఫారం-6కి 97 దరఖాస్తులు, ఫారం-6బికి 33 దరఖాస్తులు, ఫారం-7కు 13 దరఖాస్తులు, ఫారం-8కి 5 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

7న మండల సర్వ సభ్య సమావేశం

పగిడ్యాల : పగిడ్యాల మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 7న నిర్వహిస్తునట్లు ఎంపిడిఒ వెంకటరమణ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

శతాధిక వృద్ధురాలు మృతి

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బిసి సతీమణి

బనగానపల్లె : మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన 106 సంవత్సరాల వృద్ధురాలు దాట్ల నాగభూషణమ్మ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సతీమణి, థాయ్ బాక్సింగ్ రాష్ట్ర చైర్మన్ బీసీ ఇందిరా, గ్రామ ఉపసర్పంచి బొబ్బల గోపాల్ రెడ్డిలు నాగభూషణమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నిండుకుండలా విబిఆర్ జలాశయం

వెలుగోడు : వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (విబిఆర్) నిండుకుండలా తొణికిసలాడుతోంది. ఆదివారం టిజిపి ఇఇ వెంకటేశ్వర్లు తెలుగు గంగలో ఉన్న నీటి నిల్వలను వెల్లడించారు. విబిఆర్ పూర్తి నీటి సామర్థ్యం 16.95 టిఎంసిలని తెలిపారు. ప్రస్తుత నీటి నిల్వ 867.419 అడుగుల వద్ద (264.39మీటర్లు) ప్రకారం 16.2 08 టిఎంసిల నీరు ఉందన్నారు. 1-ఆర్ తూము (కుడి కాలువ) నుండి 30 క్యూసెక్కుల నీరు, 1-ఎల్ తూము (ఎడమ కాలువ) నుండి 20 క్యూసెక్కుల నీరు, మద్రాస్ (చెన్నై) ప్రధాన కాలువ నుండి 400 క్యూసెక్కుల నీరు, 50 క్యూసెక్కుల నీరు వేస్టేజ్ (వృధా) అవుతున్నట్లు తెలిపారు. మొత్తం జలాశయం నుండి 500 క్యూసెక్కుల నీరు బయటకు విడుదల అవుతుందని తెలిపారు.



KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : - యు కాన్ షాపింగ్ కాంప్లెక్స్, షాప్ నెం. 2,3,4, న్యూ ఆర్టీసీ బస్టాండ్ స్టాప్ ఎదురుగా, బళ్లారి రోడ్, కర్నూలు.
- ఫస్ట్‌ఫ్లోర్, కొత్తపేట, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురు, డోన్.
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 27.12.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 474.53 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798